భువనగిరి పట్టణ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైంది 2

# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

ప్రభుత్వ మహిళా జూనియర్ డిగ్రీ కళాశాలను ప్రభుత్వం తక్షణమేపర్పాటుచేయాలి-ఎస్ఎఫ్ఐ 2

సూర్యాపేట | సోమవారం | 15-07-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 141 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం

- అమెరికా మాజీ అధ్యక్షుడిపై కాల్పులు
- ఎన్నికల సభలో ప్రసంగిస్తుండగా ఘటన
- కుడి చెవికి తాకుతూ దూసుకెళ్లిన బుల్లెట్
- ప్రాణాలతో బయటపడ్డ డొనాల్డ్ ట్రంప్
- కాల్పుల్లో ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు
- దుండగుడిని మట్టుబెట్టిన సీక్రెట్ సర్వీస్
- ఘటనను ఖండించిన ప్రపంచ దేశాలు
- కాల్పులు జరిపిన వ్యక్తిని గుర్తించిన ఎఫ్‌బీఐ
- ఐక్యంగా నిలబడదాం: ట్రంప్ పిలుపు



చికాగో, జూలై 14: ( నిజం చెపుతాం న్యూస్ )

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం జరిగింది. శనివారం పెన్సిల్వేనియాలోని బట్లర్ పట్టణంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ట్రంప్(78) మాట్లాడుతుండగా ఓ దుండగుడు ఆయనపై కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ట్రంప్ కుడి చెవికి గాయమైంది. సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు వెంటనే స్పందించడంతో ట్రంప్ తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ఘటనలో ప్రచార సభకు హాజరైన ఒక వ్యక్తి మరణించగా మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ట్రంప్‌పై కాల్పులు జరిపిన దుండగుడిని వెంటనే సీక్రెట్ సర్వీస్ స్నైపర్ ఒకరు కాల్చి చంపేశారు. అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న వేళ జరిగిన ఈ అసాధారణ ఘటన అమెరికాను కుదిపేస్తున్నది.

## కుడి చెవికి గాయం.. ముఖంపై రక్తపు ధారలు

రిపబ్లికన్ పార్టీ తరపున మరోసారి పోటీ చేస్తున్న ట్రంప్ శనివారం బట్లర్‌లో ఎన్నికల ప్రచార సభను నిర్వహించారు. సాయంత్రం 6:15 గంటల సమయంలో తన మద్దతుదారుల మధ్యలో ఆయన ప్రసంగం ప్రారంభిస్తుండగా.. సమీపంలోని ఓ రేకుల నిర్మాణంపై నక్కిన దుండగుడు ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపాడు. ఒక బుల్లెట్ ట్రంప్ కుడి చెవిని తాకుతూ దుసుకెళ్లింది. దీంతో ప్రాణాలను కాపాడుకునేందుకు ఆయన పోడియం వెనుక మోకాళ్లపై కుర్చున్నారు. వెంటనే అప్రమత్తమైన సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు ట్రంప్ చుట్టూ రక్షణగా చేరి ఆయనను వేదిక కిందకు తీసుకెళ్లారు. ఈ ఘటనలో ట్రంప్ కుడి చెవికి గాయమై రక్తస్రావమైంది. ఆయన ముఖంపై రక్తపు ధారలు కారుతుండగానే.. సభకు హాజరైన జనాన్ని ఉద్దేశించి ట్రంప్ అభివాదం చేశారు. పిడికిలి బిగించి, 'ఫైట్, ఫైట్, ఫైట్' అని నినదించారు. వెంటనే ట్రంప్‌ను పిట్స్‌బర్గ్ ఏరియా హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారు. దుండగుడు జరిపిన కాల్పుల్లో సభకు హాజరైన ఓ వ్యక్తి మరణించగా, మరో ఇద్దరు గాయపడి చికిత్స పొందుతున్నారు.

## దుండగుడి గుర్తింపు

దుండగుడిని బెథెల్ పార్క్‌కు చెందిన థామస్ మాథ్యూ క్రూక్స్(20)గా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై అమెరికా ఎఫ్‌బీఐ విచారణ ప్రారంభించింది. దుండగుడు సభా ప్రాంగణంలోకి తుపాకీని ఎలా తీసుకెళ్లగలిగాడు, ఏ ఉద్దేశంతో కాల్పులు జరిపాడు అనేది తేలాల్సి ఉందని ఎఫ్‌బీఐ పిట్స్‌బర్గ్ ప్రాంత స్పెషల్ ఏజెంట్ కెవిన్ రోజెక్ తెలిపారు. అతడి గురించి సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లకు చెప్పినా పట్టించుకోలేదని ఓ ప్రత్యక్ష సాక్షి ఆరోపించాడు.

## రిపబ్లికన్ ఓటరుగా నమోదై..

ట్రంప్‌పై కాల్పులు జరిపినట్టుగా భావిస్తున్న థామస్ మాథ్యూ క్రూక్స్ ఎవరనే అంశంపై ఎఫ్‌బీఐ విచారణ జరుపుతున్నది. అతడు రిపబ్లికన్ పార్టీ ఓటరుగా నమోదు చేసుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. అయితే, 2021లో డెమొక్రటిక్ పార్టీ అనుబంధ ప్రోగ్రెసివ్ టర్న్‌ఔట్ ప్రాజెక్ట్‌కు కూడా క్రూక్ 15 డాలర్లు విరాళంగా ఇచ్చారనే ప్రచారం కూడా జరుగుతున్నది. కాగా, క్రూక్స్ ఇంట్లో, కారులో బాంబు తయారీ ముడిపదార్థాలను భద్రతా సిబ్బంది గుర్తించారు.

## అమెరికాలో ఇలాంటి ఘటనను నమ్మలేకపోతున్నా: ట్రంప్

కాల్పుల ఘటనపై ట్రంప్ తన 'ట్రూత్ సోషల్'లో పోస్ట్ చేశారు. 'మన దేశంలో ఇలాంటి ఘటన జరగడాన్ని నమ్మలేకపోతున్నా. నన్ను కాల్చిన ఒక బుల్లెట్ నా కుడి చెవి పైభాగాన్ని తాకింది. బుల్లెట్ శబ్దం విని ఏదో జరుగుతున్నది అని అనుకుంటుండగానే నాకు బుల్లెట్ తగిలింది. తీవ్ర రక్తస్రావం అయ్యింది. అప్పుడు నాకు ఏం జరిగిందో అర్థమైంది. గాడ్ బ్లెస్ అమెరికా' అంటూ ఆయన పేర్కొన్నారు. తర్వాత ఆయన మరోసారి స్పందిస్తూ.. 'ఊహించని పరిణామం నుంచి ఆ దేవుడే కాపాడాడు. ఈ సమయంలో అమెరికన్లు ఐక్యంగా నిలబడాల్సిన అవసరం ఉంది. మన అసలైన స్వభావాన్ని చాటి, చెడు గెలవకుండా చూడాలి' అని పిలుపునిచ్చారు. ఆటుపోట్లను తట్టుకుంటామన్నారు.

## అమెరికాలో హింసకు చోటు లేదు: బైడెన్

ట్రంప్‌పై హత్యాయత్నాన్ని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఖండించారు. ట్రంప్ సురక్షితంగా ఉన్నందుకు సంతోషమని, ఆయన కోసం, ఆయన కుటుంబం కోసం ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ట్రంప్‌ను రక్షించిన సీక్రెట్ సర్వీస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అమెరికాలో ఇలాంటి హింసకు తావులేదని, దేశమంతా ఐక్యంగా ఈ ఘటనను ఖండించాలని పిలుపునిచ్చారు. ట్రంప్‌తోనూ బైడెన్ ఫోన్‌లో మాట్లాడారని వైట్ హౌజ్ అధికారి చెప్పారు.

## ఖండించిన ప్రపంచ దేశాధినేతలు

తన స్నేహితుడు ట్రంప్‌పై జరిగిన దాడిని ఖండిస్తున్నట్టు భారత ప్రధాని మోదీ పేర్కొన్నారు. రాజకీయాలు, ప్రజాస్వామ్యాల్లో హింసకు చోటు లేదని, ట్రంప్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వివిధ దేశాధి నేతలు కూడా దాడిని ఖండించారు.

పెరిగిన ట్రంప్ విజయావకాశాలు

అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న వేళ ట్రంప్‌పై హత్యాయత్నం ఘటన రాజకీయాలను మలుపుతిప్పే అవకాశం ఉందని సర్వే సంస్థలు చెప్తున్నాయి. నవంబరులో అధ్యక్ష ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. ట్రంప్‌పై హత్యాయత్నం ఘటన జరిగిన తర్వాత ట్రంప్ విజయావకాశాలు పెరిగినట్టు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ట్రంప్ విజయావకాశాలు ఒకేసారి 8% పెరిగి, 70 శాతానికి చేరుకున్నట్టు రాజకీయాలను అంచనా వేసే పాలిమార్కెట్ అనే సంస్థ పేర్కొన్నది.ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన రెండు గంటలకే ఆయన పిడికిలి బిగించి నినదిస్తున్న ఫొటోలతో కూడిన టీ-షర్టులు చైనాలో అమ్మకానికి ఉంచారు. చైనా, అమెరికా నుంచి ఈ టీ షర్టుల కొనుగోలుకు భారీగా ఆర్డర్లు రావడం గమనార్హం



# ఎల్లమ్మకు మూడో బోనం

గోల్కొండలో కొలువైన జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ అమ్మవారికి భక్తులు ఆదివారం మూడో బోనం సమర్పించారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకునేందుకు నగరం నలుమూలల నుంచి భక్తులు తరలిరావడంతో గోల్కొండ కోట కిటకిటలాడింది. మెహిదీపట్నం, ఆసిఫ్‌నగర్, చింతల్‌బస్తీ, పురానాపూల్, నానల్‌నగర్, లంగర్‌హౌస్, రాజేంద్రనగర్,

మెహిదీపట్నం, జూలై 14: ( నిజం చెపుతాం న్యూస్ )

గోల్కొండలో కొలువైన జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ అమ్మవారికి భక్తులు ఆదివారం మూడో బోనం సమర్పించారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకునేందుకు నగరం నలుమూలల నుంచి భక్తులు తరలిరావడంతో గోల్కొండ కోట కిటకిటలాడింది. మెహిదీపట్నం, ఆసిఫ్‌నగర్, చింతల్‌బస్తీ, పురానాపూల్, నానల్‌నగర్, లంగర్‌హౌస్, రాజేంద్రనగర్,గండిపేట తదితర ప్రాంతాల నుంచి భక్తులు తొట్టెలను ఊరేగింపుగా తెచ్చి.. అమ్మవారికి సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఈవో శ్రీనివాస్ రాజు, బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అరవింద్ మహేశ్‌కుమార్, బోనాల కులవృత్తుల సంఘం అధ్యక్షుడు సాయిబాబాచారి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. అమ్మవారికి చేసిన పుష్పాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# ప్రజా భవన్‌లో బోనాల సంబురాలు.. పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 14 (( నిజం చెపుతాం న్యూస్ )

ఆషాఢ మాసం సందర్భంగా ప్రజాభవన్‌లోని నల్లపోచమ్మ దేవాలయంలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిసున్నారు. అయితే.. ఈ ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి తోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుదిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారికి సీఎం, డిప్యూటీ సీఎం బోనం సమర్పించుకున్నారు. అనంతరం ప్రజా భవన్ నుంచి.. అబ్దుల్లాపూర్ మెట్‌కు సీఎం రేవంత్ బయలుదేరి వెళ్లారు. కాటమయ్య రక్ష పథకానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం శ్రీకారం చుట్టనున్నారు.

# హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన..



హైదరాబాద్, జూలై 14 నిజం చెపుతాం న్యూస్ )

హైదరాబాద్ జంట నగరాల పరిధిలో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. నగరవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. వర్షానికి రోడ్లపై భారీగా వాన నీరు నిలిచిపోయింది. దాంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పలుచోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. పలుచోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఇదిలా ఉండగా.. నగరంలోని మారేడ్‌పల్లిలో భారీ వాన కురిసింది. 7.5 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వెల్లడించింది.



# వైసీపీ భూ కబ్జాలపై త్వరలో విశాఖ ఫైల్స్ విడుదల

విశాఖపట్నం జూలై 14(( నిజం చెపుతాం న్యూస్ ) ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే హామీ ఇచ్చిన విధంగానే అయిదు దస్త్రాలపై సంతకాలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకున్నామని చెప్పారు. ఎం.వి.పి.కాలనీలోని తన నివాసంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అయిదేళ్లుగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ జరగక నిస్పృహతో ఉన్న యువతకు భవిష్యత్ పై భరోసా కల్పించేలా 16,347 పోస్టుల తో మెగా డీఎస్సీ ప్రకటించామని, సామాన్యులను సైతం భయభ్రాంతులకు గురి చేసిన ల్యాండ్ టైటలింగ్ యాక్టును రద్దు చేశామన్నారు. అన్నమాట ప్రకారం పెంచిన పెన్షన్ ఎరియర్స్ తో కలిపి జులైలో రూ.7 వేలు చెల్లించామని, ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో 183 అన్న క్యాంటీన్ లను పునరుద్ధరిస్తున్నామని వెల్లడించారు.వైసీపీ ప్రభుత్వంలో స్టీల్, సిమెంట్ కంటే ప్రియమైపోయిన ఇసుక ధరలకు కళ్లెమేస్తూ కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. గడిచిన అయిదేళ్లలో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా అందుబాటులోకి వచ్చాయని, స్కూల్ పిల్లలు సైతం గంజాయికి బానిసలైపోవడం కలచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి అదేశించారన్నారు.ఆంధ్రుల హక్కుగా సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటు పరం కాకుండా కూటమి ప్రభుత్వం ఆపగలిగిందని పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ పనులు, 70 వేల కోట్లతో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు, జాతీయ రహదారుల విస్తరణ వంటి పనులను కేంద్రం నుంచి తెచ్చుకున్నామని తెలిపారు ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని జగన్మోహన్ రెడ్డి స్మశానంగా మార్చారని గంటా విమర్శించారు. 2014-2019 లో 72 శాతం పోలవరం పనులు పూర్తి చేసిన చంద్రబాబు నాయుడు ఆంధ్రుల జీవనాడిగా పేర్కొనే ఆ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడానికి విదేశీ నిపుణులను తీసుకు వచ్చారని ఆయన చెప్పారు. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలుంటే అంత మందికి పథకం అందుతుందని, నకిలీ జీఓలతో వైసీపీ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ అబ్దిదారులను గందరగోళానికి గురి చేస్తోందని మండిపడ్డారు..

# రేపే కేసీఆర్ పిటిషన్ పై సుప్రీంలో విచారణ



హైదరాబాద్, జూలై 14 ((( నిజం చెపుతాం న్యూస్ )

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రాష్ట్ర ప్రభుత్వం వేసిన పవర్ కమిషన్‌ను రద్దు చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ సుప్రీంకోర్టు విచారణకు లిస్ట్ అయింది. రేపు చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా డీవై చంద్రచూడ్ ధర్మాసనం ముందుకు ఈ పిటిషన్ విచారణకు రానుంది. అయితే గతంలో కూడా కేసీఆర్ దీనిపై పిటిషన్ వేశారు. కానీ సుప్రీం ధర్మాసం దీన్ని తిరస్కరించింది.

## వెల్నెస్ బై ఆర్ట్ ఫుల్ నెస్ వారి ఆధ్వర్యంలో అందరికీ ఆరోగ్యం



మిర్యాలగూడ ప్రతినిధి జులై 14 (నిజం చెపుతాం). వెల్నెస్ బై హార్ట్ ఫుల్ నెస్ (శ్రీరామ చంద్ర మిషన్) సంస్థ వారి సహకారంతో మన మిర్యాలగూడ లో వారు రెండు రోజులపాటు నిర్వహించే ఉచిత ఆరోగ్య శిబిరాన్ని బి ఎల్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రసన్న కుమార్ గారి ఆధ్వర్యంలో హార్ట్ ఫుల్ నెస్ , శ్రీ రామచంద్ర మిషన్ సభ్యులు ఆదివారం ఉదయం పది గంటలకు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవడానికి పెద్ద ఎత్తున మిర్యాలగూడ పట్టణవాసులు తరలి వచ్చారు. బిఎల్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గారు మాట్లాడుతూ హార్ట్ ఫుల్ నెస్ సంస్థ నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య శిబిరాన్ని మరియు ఉచిత యోగ ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ కార్యక్రమ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఇతర కార్యక్రమాల వల్ల మిర్యాలగూడ శాసన సభ్యులు (బి.ఎల్.ఆర్) గారు సంస్థ సభ్యులకు తన సందేశాన్ని అందించారు. వారు మాట్లాడుతూ ఈ సంస్థ ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన కన్హా ఆశ్రమం వేదికగా నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాల్లో ముఖ్యంగా యోగ, ధ్యానము, పర్యావరణ సంరక్షణ, ఆరోగ్య శిబిరాలు, పిల్లలకు ఏకాగ్రత , అంత దృష్టి పెంపొందించే బ్రెటర్ మైండ్స్, గీతోపదేశం, ఒత్తిడిని దూరం చేసే క్లాస్ రూమ్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేయడమే కాకుండా నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికీ ఈ సంస్థ నిర్వహించే సేవలన్నీ అందరికీ చేరువ చేయడంలో తన వంతు సహకారం ఉంటుందని తెలియజేస్తూ సంస్థ సభ్యులకి శుభాభినందనలు తెలియజేశారు.

## మందుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మందుల రవికి ఘనంగా సన్మానం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 14(నిజం చెపుతాం)



హైదారాబాద్ రామంతాపూర్ లోని పటేల్ నగర్ లో జరిగిన మందుల సంఘం భవనంలో కీర్తిశేషులు ఆడపల్లి గోపాల్ గారి జయంతి సందర్భంగా మందుల సంక్షేమానికి సేవ చేసిన వారికి పురస్కారం ఇవ్వడం జరిగింది. ఈ యొక్క సంవత్సరం రాష్ట్ర అధ్యక్షుడు సింగా జోగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన మందుల సంక్షేమానికి సేవ చేసిన అభ్యర్థిగా మందుల రవిని గుర్తించడం జరిగింది. మరి ఆయన చేసిన సేవను గుర్తించి పురస్కారంతో పాటు శాల్వాతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు సింగా జోగి శ్రీనివాస్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓరుగంటి రమేష్ మందుల రవిని రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించడం జరిగింది. తదుపరి రాష్ట్ర అధికార ప్రతినిధి మందుల రవి మాట్లాడుతూ.. కీర్తిశేషులు ఆడపిల్లి గోపాల్ గారి పురస్కారం ఇవ్వడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది వారు మన మందుల సంఘానికి ఎన్నో సేవలు అందించిన మహనీయుడు గొప్ప ఉద్యమకారుడు మరియు సంఘ సంస్కర్త అని కొనియాడారు మరి ఈ పురస్కారం గౌరవం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు సింగా జోగి శ్రీనివాస్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోరుగంటి రమేష్,పిన్నపురల్ల కృష్ణ, వంటేరు కుమార్ లకు మరియు రాష్ట్ర కమిటీ మెంబర్లకు అందరికీ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## భువనగిరి పట్టణ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైంది



సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జులై14(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలో మున్సిపాలిటీ పరిధిలో సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమైందనిసిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ పరిధిలోని గల 9వ వార్డులో పోరుబాటలో భాగంగా సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి భువనగిరి పట్టణంలో ఉన్న స్థానిక సమస్యలు డ్రైనేజీ రోడ్ల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా ఉన్నదని గత 10 సంవత్సరాలుగా ఏర్పడిన ఈ వార్డులో ప్లాన్ ప్రకారంగా రోడ్ల నిర్మాణం చేయకపోవడం వల్ల డ్రైనేజీ నిర్మాణం లేక ఈగలు దోమలతో ప్రజలు రోజువారిగా అనారోగ్యాలకు గురవుతున్నారని ఇల్లు నిర్మాణం చేసుకున్న ప్రజలు ఆదివారం రోజు ఇబ్బందులు గురవుతున్నారని వెంటనే బీటీ రోడ్ల నిర్మాణం డ్రైనేజీ నిర్మాణం చేపట్టి సమస్యలను పరిష్కారం చేయాలని లేనియెడల ప్రజల సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శ వర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, సీనియర్ నాయకులు బందెల ఎల్లయ్య, అంజయ్య,లక్ష్మయ్య,నవీన్,వంశీ,అరుణ తదితరులు పాల్గొన్నారు.




## దేవాలయానికి సీసీ కెమెరాలు బహుకరించిన మన తొలివెలుగు రఘు



వలిగొండ జూలై 14 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి గ్రామానికి చెందిన అన్నదమ్ములు గంజి ప్రసాద్ మరియు మన తొలివెలుగు యూట్యూబ్ ఛానల్ అధినేత, జర్నలిస్ట్ గంజి రఘు 22000 వేల రూపాయల విలువగల 4 సీసీ కెమెరాలు బహుకరించడం జరిగింది. ఆదివారం సీసీ కెమెరాలను ఫిట్టింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ నానమాల ఉప్పలయ్య మాట్లాడుతూ సీసీ కెమెరాలు బహుకరించిన గంజి ప్రసాద్ మరియు గంజి రఘులకు కృతజ్ఞతలు తెలియజేసి వారి కుటుంబానికి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ నామాల ఉప్పలయ్య, డైరెక్టర్లు చిట్టోజు వెంకట్ నారాయణ, బూడిద సుగుణ, కలుకూరి ఉష, కొడితాల విజయ్, పూజారి ఆదిత్య శర్మ, మాజీ చైర్మన్ గంజి రామకృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తాజ్పూర్ గ్రామంలో నూతన హైమ్యాక్స్ లైట్లను ఏర్పాటు చేసిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 14(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని తాజ్పూర్ గ్రామంలో గాంధీ విగ్రహం వద్ద ఇటీవల గాలి వానలకు ధ్వంసమైన హై మాక్స్ లైట్లను తొలగించి వాటి స్థానంలో సొంత నిధులతో నూతన హైమాక్స్ లైట్లను ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఈ సందర్భంగా గ్రామస్తులు నూతన హైమాక్స్ లైట్లను ఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.

## విశ్వహింధు పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభీరం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 14(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ పరిధిలోని 32వ వార్డు తారక రామానగర్ లో విశ్వహింధు పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు మణికంఠ యూత్ మండపం వద్ద ఉచిత క%శీ%టి వైద్య శిభిరాన్ని నిర్వచించారు. ఈ సంధర్భంగా నరాల రమేష్, మేకల భాను మాట్లాడుతూ...ఉచిత క%శీ%టి వైద్య శిభిరంలో వార్డులో ఉన్న ప్రజలకు కంటి ఇబ్బంధులుతో బాధపడుతున్నవారికి ఉచిత పరిక్షలు నిర్వచించడం జరిగింది. కంటి సంబంధించిన కళ్ల అద్దాలు మరియు రీడింగ్ అద్దాలు మణికంఠ యూత్ సహకరంతో అందిస్తామని తెలిపారు.వార్డు ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు చేసిన వైద్య బృందానికి, విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల భాను,నరాల రమేష్, మనోజ్,సాయి,సురేష్ నవీన్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా జూనియర్ డిగ్రీ కళాశాలను ప్రభుత్వం తక్షణమేపర్పాటుచేయాలి-ఎస్ఎఫ్ఐ

మిర్యాలగూడ ప్రతినిధి జూలై 14 (నిజం చెపుతాం)




మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ సైదా నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గం పరిసర ప్రాంతాలకు చెందిన ఎస్టీ, ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థినిలు వేలాదిమంది చదువుకుంటున్నారు పదో తరగతి చదువు పూర్తి చేసుకొని పై చదువుల కొరకు విద్యను అభ్యసించాలంటే నియోజకవర్గం కేంద్రంలో మహిళా జూనియర్ డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులు మారుమూల ప్రాంతాల నుండి నల్లగొండ జిల్లా కేంద్రం కొచ్చి చదువుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు తద్వారా కొంతమంది విద్యార్థినిలు సూర్య ప్రాంతానికి వెళ్లలేక ప్రైవేట్ కళాశాలలో ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు కావున తక్షణమే ప్రభుత్వం పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే మహిళా డిగ్రీ జూనియర్ కళాశాల ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరడం జరిగింది ప్రభుత్వ పాఠశాలలాకు నిధులు కేటాయించి విద్యను బలోపేతం చేసి ఉచిత నిర్బంధ విద్యను పేద విద్యార్థులకు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి దామరచర్ల వేములపల్లి మండల కార్యదర్శి వీరన్న సంపత్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ గర్ల్స్ కన్వీనర్ ప్రసన్న వైష్ణవి తరుణ్ సిపాయి రాజా దత్తు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ ప్రతినిధి జులై 14 (నిజం చెపుతాం)

ఈరోజు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారి తనయుడు సాయి ప్రసన్న గారు హాజరై శుభాకాంక్షలు తెలియజేసినారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి , పట్టణ కాంగ్రెస్ నాయకులు 21 వార్డు ఇంచార్జ్ పాతూరి ప్రసాద్,45 వార్డు ఇంచార్జ్ బంటు వెంకటేశ్వర్లు వీటి. సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీలు రాగిరెడ్డి జగ్గారెడ్డి గారు ,వంకాయలపాటి చలపతిరావు ,గన్మెన్ రవీందర్ రెడ్డి, దండా ప్రభాకర్ రెడ్డి ,చెరుకూరి కోటేశ్వరరావు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కుక్కల సురేష్,బీరవెల్లి సతీష్ రెడ్డి, బొంగరాల కిరణ్,అప్పనబోయిన రామకృష్ణ, మర్రి మాణిక్ భాష, ఎడ్ల సురేష్, వసుకుల శేఖర్ వాస్కుల గోపి, రామంజి శంకర్, గాదబోయిన హరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.లి

## విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయకుంటే..



రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు చేస్తాం ..

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి,తాళ్ళ నాగరాజు డిమాండ్

మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అని చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ కు

విద్యార్థుల స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ కనపడటం లేదా

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జులై14(నిజం చెపుతాం)

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు వెన్నెల కాలేజ్ ఆడిటోరియం భువనగిరి ఈరోజు రేపు జరగనున్నాయి,ప్రారంభ సూచికంగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలతో కలిగిన జండాలను ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ ఆవిష్కరించడం జరిగింది,జిల్లా అధ్యక్షులు చింతల శివఅధ్యక్షతన ప్రారంభం కావడం జరిగింది. ఈ శిక్షణ తరగతులనుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శి ఆర్ ఎల్ మూర్తి తాళ్ళ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరైన ప్రసంగించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత బి ఎస్ ఆర్ ప్రభుత్వం హయాంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేద మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడం లో త్రీవమైన నిర్లక్ష్యం చేసి వేలా మంది విద్యార్థుల చావులకు కారణం అయ్యారు.ఇప్పటికి విడుదల కాకుండా సుమారు 8వేల కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉండటం వల్ల ప్రైవేట్ కళాశాలలో చదువు పూర్తి చేసుకున్న విద్యార్థినీ,విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే ఫీజులు తప్పనీసరి అని అంటున్నారు పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్మెంట్ విడుదలకై ఈనెల జూలై 11,12తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ లకు పిలుపు నివ్వడం జరిగింది. ఇప్పటికీ రేవంత్ రెడ్డి సర్కార్ పేద మధ్యతరగతి విద్యార్థుల తరుపున ఆలోచించి తక్షణమే స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు,రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కుంటుపడిపోతుంది ..ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం రాజు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు శివాని ఉపాధ్యక్షులు వేముల నాగరాజు కాసుల నరేష్ ఈర్ల రాహుల్ జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్ జగన్ పవన్ కార్తీక్ వంశీ తదితరులు పాల్గొన్నారు..

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం.




తుర్కపల్లి, జులై 14(నిజం చెపుతాం) :

బీజేవైఎం నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేవైఎం జిల్లా కార్యదర్శి మేకల పండు యాదవ్ అన్నారు. ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి అబ్దుల్లాపూర్ మెట్టు పర్యటనకు వెళుతుండడంతో అడ్డుకుంటామని తెలిసి బీజేవైఎం నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి 200 రోజులు అయినప్పటికీ ఎలాంటి హామీలు నెరవేర్చలేదని, ఎక్కడ పర్యటించాలన్న భయంతో ముందస్తు అరెస్టులు చేసి పర్యటించే దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బానోతు శ్రీకాంత్ ,బిజెపి మండలాధికార ప్రతినిధి కందుకూరి వేణు, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు బోగీకర్ శ్రీను, మండల కార్యవర్గ సభ్యులు భోయిని కృష్ణ, బోయిని కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



తుర్కపల్లి, జులై 14(నిజం చెపుతాం) :

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011 -12 సంవత్సరంలో చదివిన 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని జెఎం ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజుల నాటి, ప్రస్తుత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,పూర్వ విద్యార్థులు దేవి పూర్ణిమ సంధ్యారాణి, ప్రియాంక, కవిత, రష్మిత, కళ్యాణి ,సుమలత, భాగ్య, జ్యోతి ,విజయ, మౌనిక, వనిత, సాయిని, వినోద్ చారి, అనిల్ ,ప్రవీణ్, భాస్కర్ ,వినోద్, మహేందర్, మధు, దేవేందర్, శివశంకర్, రాకేష్, బాబు, శేఖర్, దిలీప్ ,సాదిక్ ,పవన్ పాల్గొన్నారు.

## పాలగాని సైదులు గౌడ్- మంజుల గార్ల కుమారుడు గోపి చందు, సిరి లను ఆశీర్వదించిన నల్లమోతు భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 14 (నిజం చెబుతాం)

ఈ రోజు వేములపల్లి మండల శెట్టిపాలెం %వీ=% ఫంక్షన్ హాల్ నందు పొలగాని సైదులు గౌడ్- మంజుల గార్ల కుమారుడు గోపి చందు, కూతురు సిరి ల నూతన పట్టు వస్త్రాల0కరణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినది. ఇట్టి కార్యక్రమానికి మాజీ %మీూా ఒ దీ=ూా% పార్టీ మిర్యాలగూడ నియోజక వర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు గారు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమములో జెడ్పీ కో-ఆప్షన్ మాజీ సభ్యులు ఎండి. మోషీన్ అలీ, %దీ=ూా% పార్టీ మాడ్గులపల్లి మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్, మాజీ %ూాజూా% ఛైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కట్టా మల్లేష్ గౌడ్, మంగాపురం తాజా మాజీ సర్పంచ్ సాయిని సైదులు, గ్రామ %దీ=ూా% పార్టీ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, %దీ=ూా% పార్టీ నాయకులు మరియు కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రులు తదితరులు ఉన్నారు.

## మొహారం(పీర్ల) పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట: జూలై 14(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని కొత్త గుండ్ల పల్లి, బీసీ కాలనీలో, మొహారం(పీర్ల)పండుగ సంబరాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేపట్టి అస్సయ్ దులో అంటూ అందరితో కలసి ఆడారు.మొహారం పండుగ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. కౌన్సిలర్లు,పట్టణ, నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బాలు నాయక్...



చింతపల్లి. జూలై 14 నిజం చెపుతాం.

ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా వ్యవహరించే వారే పాత్రికేయులని, ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలికి తీసి ఆ సమస్యను పరిష్కరించడం కోసం కృషి చేస్తున్న వ్యక్తులే నిజమైన జర్నలిస్టులని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు శనివారం చింతపల్లి మండల కేంద్రంలో జరిగిన నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసి నూతనంగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ కమిటీని వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులను ఉద్దేశించే వారు మాట్లాడుతూ ప్రభుత్వం జర్నలిస్టు సంక్షేమం కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తుందని, అదేవిధంగా ప్రతి ఒక్క పత్రికా విలేకరికి జర్నలిస్టు కోట కింద ఇండ్ల స్థలాలను ఇప్పిస్తానని, అదేవిధంగా అదేవిధంగా పక్కా గృఎఈ కార్యక్రమంలో చింతపల్లి ప్రెస్ రిపోర్ట ర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిప సునూరి వెంకటేష్, ఉపాధ్యక్షులు జెల్ల నరసింహ గౌడ్ కోశాధికారి వైద్యుల ప్రవీణ్ శర్మ, గౌరవ అధ్యక్షులు వనమాల వెంకటేష్ జనరల్ సెక్రెటరీ కొడుకులపల్లి కొండల్, నాగిళ్ల రేణుక, కార్యవర్గ సభ్యులు మొకుతాల శేఖర్,, కురుమేటి అభిలాష్, చీమల వెంకటేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తిరుగుడు వెంకన్న యాదవ్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే %ఒ దీ=ూా% పార్టీ మిర్యాలగూడ నియోజక వర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ ప్రతినిధి జులై 14 (నిజం చెబుతాం)

మాడ్గులపల్లి మండలం కల్వలపాలెం గ్రామానికి చెందిన తిరుగుడు వెంకన్న యాదవ్ వయస్సు-48 సంవత్సరాలు ఈ నెల 12 వ తారీఖు నాడు సూర్యాపేట లో ట్రాక్టర్ రిపేరు కు తీసుకెళ్తుండగా అదుపు తప్పి ట్రాక్టర్ తిరగబడి చనిపోయారు. ఈ రోజు వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే %ఒ దీ=ూా% పార్టీ మిర్యాలగూడ నియోజక వర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు గారు పరామర్శించి ధైర్యం చెప్పి అండగా ఉంటామని తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. వారి వెంట మాజీ జెడ్పీ కో-ఆప్షన్ మెంబర్ ఎండి. మోషీన్ అలీ, %దీ=ూా% పార్టీ మండలాధ్యక్షులు పాలుట్ల బాబయ్య, సీనియర్ నాయకులు పోనుగోటి చొక్కా రావు, నాంపల్లి జగన్, పోనుగోటి మోహన్ రావు, సుధాకర్ రావు, చింతకాయల అంజయ్య, దీలీప్, నాంపల్లి గిరి తదితరులు ఉన్నారు.

## కొండారపు చిన్న కృష్ణయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి జులై 14 (నిజం చెపుతాం)

దామరచర్ల గ్రామానికి చెందిన కొండారపు చిన్న కృష్ణయ్య- వయస్సు 70 సంవత్సరాలు గత కొంత కాలవంగా అనారోగ్యంతో బాదపడుతూ ఈ రోజు ఉదయాన్నే తుది శ్వాస విడిచారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ %మీూా ఒ దీ=ూా% పార్టీ మిర్యాలగూడ నియోజక వర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు గారు వారి స్వగృహానికి వెళ్ళి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రగడా సంపాన్ని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే గారి వెంట తాజా మాజీ జెడ్పీ కో-ఆప్షన్ మెంబర్ ఎండి. మోషీన్ అలీ, తాజా మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, తాజా మాజీ ఎంపీటీసీ లు బాల సత్యనారాయణ, సోము సైది రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కందుల నాగి రెడ్డి, బీ ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దారగాని వెంకటేశ్వర్లు, కొండారపు నాగేశ్వర రావు, కొండారపు వీర సైదులు, కందుల నారాయణ రెడ్డి, యూత్ నాయకులు రఫీ భాయ్, ఘనపురపు కృష్ణయ్య, హాజీ మరియు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## పడిగేపాటి కోటి రెడ్డి గారిని పరామర్శించిన నల్లమోతు భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి జులై 14 (నిజం చెపుతాం)

దామరచర్ల మండల బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు %ఒ% మాజీ %ూాజూా% ఛైర్మన్ పడిగేపాటి కోటి రెడ్డి గారు గత కొంత కాలముగా మెడ నరాల నొప్పితో బాదపడుతున్నారు. అయితే ఇటీవలే హైదరాబాద్ లోని ప్రముఖ ఆసుపత్రి నందు మెడ నరాల శస్త్ర చికిత్స చేయించుకొని తన స్వగృహము నందు విశ్రాంతి తీసుకుంటున్నారు. కాగా ఈ రోజు మాజీ %మీూా ఒ దీ=ూా% పార్టీ మిర్యాలగూడ నియోజక వర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు గారు వారి ఇంటికి వెళ్ళి పడిగేపాటి కోటి రెడ్డి గారిని పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసకున్నారు. అనంతరం డాక్టర్లు చెప్పిన సూచనలు పాటించి అతి తొందర్లోనే వారు ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు.

వారి వెంట తాజా మాజీ జెడ్పీ కో-ఆప్షన్ మెంబర్ ఎండి. మోషీన్ అలీ, తాజా మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, తాజా మాజీ ఎంపీటీసీ లు బాల లక్ష్మి సత్యనారాయణ, సోము సైది రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కందుల నాగి రెడ్డి, బీ ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దారగాని వెంకటేశ్వర్లు, బాల శ్రీనివాస్ నాయుడు, పగిడి కొండలు,కందుల నారాయణ రెడ్డి, యూత్ నాయకులు రఫీ భాయ్,హాజీ, కొండారపు మహేష్, పడిగేపాటి రాంరెడ్డి, పడిగేపాటి వెంకట రెడ్డి మరియు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి నాయకులు, కార్యకర్తలు విజయమే లక్ష్యంగా పనిచేయాలి



బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

చౌటుప్పల్ జులై14 (నిజంచెబుతాం):

చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన బిజెపి జెండా దిమ్మెపై బిజెపి రాష్ట్ర కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఆదివారం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటై 6 నెలలు గడిచినప్పటికీ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. నిరుద్యోగులను వాడుకొని,వారికి సంవత్సరానికి 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని ఆశలు చూపించి, నిరుద్యోగులను మోసం చేశారని అన్నారు.రైతులకు ఇచ్చిన 2 లక్షల రుణమాఫీని హామీని అటకెక్కించారని, ఇప్పటికీ కొంత మంది రైతులకు రైతుబంధు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడి 6నెలలు గడిచినప్పటికీ విద్యా శాఖకు మంత్రిని కూడా నియమించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కష్టపడి విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం బూతు అధ్యక్షులు పాలెం వెంకటేశం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి యన్నం శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం,జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య,మండల, పట్టణ అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,గుజ్జుల సురేందర్ రెడ్డి, కైరకొండ అశోక్ పాలకుర్ల జంగయ్య, కాయతీ రమేష్, బాతరాజు సత్యం, బోయ సంజీవ,మన్నే ప్రతాపరెడ్డి,దాసోజు బిక్షమాచారి, సత్తయ్య,రవి,పాండుతదితరులు పాల్గొన్నారు.


## చౌటుప్పల్ జడ్పీహెచ్ఎస్ 1981-82 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




చౌటుప్పల్ జూలై14 (నిజం చెపుతాం):

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో లక్కారం ఎస్ఎంఆర్ ఏసీ ఫంక్షన్ హాల్ లో 1981-82 పదవ తరగతి బ్యాచ్ జడ్పీహెచ్ఎస్ చౌటుప్పల్ స్కూల్ నందు 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.42 సంవత్సరముల తర్వాత కలుసుకున్న మిత్రులు స్కూల్లో చదివే రోజులను జ్ఞాపకం చేసుకుంటూ.. గత మధుర స్మృతులను నెమరు వేసుకొని ఉల్లాసంగా గడిపారు.ఒకరిని ఒకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు.ఆ రోజుల్లో చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు.విద్యార్థి లందరూ సుమారు 70 మంది విద్యార్థులు ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో గురువులు వెంకటయ్య, ఆంజనేయులు,గిరిధర్ రావు సార్లని సన్మానించి, సత్కరించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సంఘం చైర్మన్ బొమ్మ కంటి అంజయ్య,అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు కందగట్ల విట్టల్,కోశాధికారి పోలోజు గోవిందా చారి, లింగాల బాలరాజ్, విద్యార్థులు నాంపల్లి అంజయ్య,జోరరిగల ఆంజనేయులు,మన్నె శ్రీనివాస్ రెడ్డి, రాములు,శేరి భగవంతు రెడ్డి, కూసుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి,వెంకటేశం, చేకూర్,జగదీష్, దాచేపల్లి నాగభూషణం సదానంద చారి, వెంకటేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథ్ రథయాత్రను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట,జూలై14(నిజంచెపుతాం)యాదగిరిగుట్ట పట్టణంలో కూకట్ పల్లి ఇస్కాన్ ఆలయం వారిచే నిర్వహిస్తున్న పూరి జగన్నాథ్ స్వామి వారి రథ యాత్రను యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం పాదాల వద్ద ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి రథాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు,పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులని పరామర్శించిన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు



మాడుగుల పల్లి మండలం జులై 14 (నిజం న్యూస్)

మాడుగుల పల్లి మండలం కాల్వల పాలెం గ్రామంలో తిరుగుడు వెంకన్న యాదవ్ ఇటీవల 12వ తారీకు సూర్యాపేటకు వెళు తుండగా కుసుమారి గూడెం బ్రిడ్జి దగ్గర ట్రాక్టర్ బోల్తా పడి అకస్మాత్తుగా అక్కడికక్కడే మరణించిన వార్త ఇటీవల మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి మండల అధ్యక్షులు పల్లుట్ల బాబయ్య సీనియర్ నాయకులు పొనుగోటి చుక్క రావు మాజీ సర్పంచ్ గడ్డమీద సైదులు మరియు నాంపల్లి జగన్ పూర్ణయ్య మోహన్ రావు నాంపల్లి గిరి తదితరులు పాల్గొన్నారు

## కంటైనర్ లారీ,మినీ అశోక్ లీలాండ్ (మినీఆటో) ఢీకొని వ్యక్తి దుర్మరణం

ఇద్దరికీ తీవ్ర గాయాలు

చౌటుప్పల్,జులై14 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండలం లక్కారం గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం సుమారు5:00 గంటలకు ముందు వెళ్తున్న కంటైనర్ లారీని ఓవర్టేక్ చేయబోయిన అశోక్ లేలాండ్ (మినీఆటో) వాహన ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే చనిపోగా,ఇద్దరు వ్యక్తులకు తీవ్రంగా గాయాలయ్యాయి. చౌటుప్పల్ సిఐ అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన %ూణ% 02 బీట్ 6049 నెంబర్ గల కంటైనర్ లారీ హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళ్తున్న క్రమంలో లక్కారం గ్రామ శివారులో ముందుకు వెళ్తున్న క్రమంలో వెనుక నుండి వచ్చిన అశోక్ లేలాండ్ %ూ్రా 37 ూా% 7788 నెంబర్ గల మినీ ఆటో ముందు వెళ్తున్న కంటైనర్ లారీని ఓవర్ టేక్ చేయబోయి వెనుక నుంచి ఢీ కొట్టడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గ్రిల్స్ ను ఢీకొన్న మినీ ఆటోలో ప్రయాణిస్తున్న రెడ్డిగూడెం గ్రామం తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులలో ఒక వ్యక్తి మోడుగు ప్రకాశరావు(34) అక్కడికక్కడే మరణించగా, శ్రీనివాసరావు(45) కుడికాలు విరగగా, విజయ్ కుమార్(50) తలకు తీవ్ర గాయాలయ్యాయి. మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మార్చురీకి తరలించగా గాయాలైన ఇద్దరిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ పంపించారు.ఈ సంఘటనపై సిఐ అశోక్ రెడ్డి కేసు పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## సాయి యాదాద్రి సేవ ఆశ్రమంలో వృద్ధుడి ఆత్మహత్య

చౌటుప్పల్,జులై14 (నిజంచెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామ లో గల సాయి యాదాద్రి సేవా ఆశ్రమంలో చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి రాంరెడ్డి(80) అనే వృద్ధుడు జీవితంపై విరక్తితో ఆశ్రమంలో గల రేకుల షెడ్డులోని దూలానికి దోతితో ఉరి వేసుకుని మృతి చెందాడు.చౌటుప్పల్ సిఐ అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం సుమారు 7:30 గంటల సమయంలో ఆశ్రమ సూపర్వైజర్ పద్మ చూసి,తన కుమారుడు సింగిరెడ్డి రవీందర్ రెడ్డికి చరవాణిలో సమాచారం ఇచ్చారు.8 నెలల క్రితం తన తండ్రిని వృద్ధాశ్రమంలో చేర్పించానని,15 రోజుల క్రితం తన తండ్రికి కడుపులో మంట మరియు షుగర్ వంటి ఆరోగ్య సమస్యలపై బాధపడుతుండగా హాస్పిటల్ లో పరీక్షలు చేయించి కడుపులో మంటకు మరియు షుగర్ వ్యాధికి టాబ్లెట్లను కొనిచ్చి ఆశ్రమంలో పంపానని తెలియజేశారు.తన కుమారుడు సింగిరెడ్డి రవీందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి,కేసును దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలియజేశారు.

## తుంగతుర్తిలో ఘనంగా ఎమ్మెల్యే మందుల సామేలు జన్మదిన వేడుకలు



రామాలయంలో ప్రత్యేక పూజలు ,మెయిన్ రోడ్డుపై 65 కేజీల కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

తుంగతుర్తి ప్రతినిధి జులై 14 నిజం చెపుతాం

నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజా పాలకుడు స్నేహశీలి ఎమ్మెల్యే మందుల సామేలు 65వ పుట్టినరోజును పురస్కరించుకొని ఆదివారం ఉదయం రామాలయంలో ప్రత్యేక పూజ నిర్వహించి అనంతరం మెయిన్ రోడ్డుపై 65 కేజీల భారీ కేకును కట్ చేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేలు కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరినట్లు పేర్కొన్నారు. రానున్న సంస్థ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఐక్యమత్యంతో పనిచేసి అధిక స్థానాలు గెలుపొందుటకు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకుంట్ల వెంకన్న ఓరుగంటి సత్యనారాయణ, నల్లు రామచంద్రారెడ్డి పెద్ద బోయిన అజయ్ కొండారాజు గ్రామ శాఖ అధ్యక్షులు రాంబాబు యాదవ్ , కటకం వెంకటేశ్వర్లు కటకం సూరయ్య, ముత్యాల వెంకటేశ్వర్లు జలంధర్ గౌడ్ అబ్దుల్లా అక్కినపల్లి నరేష్ దాసరి శ్రీను, ఆకారపు ముత్తిలింగం ప్రవీణ్ రెడ్డి, మల్లేష్ , చంద్రయ్య, నాగరాజు, బొంకూరు రమేష్, బొంకురి నాగరాజు, బొంకురి జనార్ధన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవికి వన్నె తేవాలి



కోదాడ, జులై 14 ( నిజం చెపుతాం )

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నామినేటెడ్ పదవుల విషయంలో అన్ని వర్గాల వారికి సమానంగా న్యాయం జరగాలని సహృదయంతో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవిని శనివారం రాజధాని నగరంలో మన ప్రియమిత్రుడు ప్రియతమ్ కి ఇచ్చిన సందర్భంగా వారు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోదాడ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవనీయులు పెద్దలు చింత బాబు మాదిగ గారు, మరియు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు పెద్దలు మేడి పాపయ్య గారితో కలిసి వారికి అభినందనలు తెలిపినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేసి, పదవికి వన్నె తేవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులకు ఘన సన్మానం

హుజూర్నగర్ జూలై 14 (నిజం చెపుతాం)



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల చాకలి ఐలమ్మ మనవడు చిట్యాల రామచంద్రయ్యకు, ముని మనవడు చిట్యాల సంపత్ కు, ముని మనవరాలు చిట్యాల శ్వేతకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్నగర్ పట్టణంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఆదివారం పట్టణంలోని బీసీ భవన్లో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పట్టణంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ కు హాజరైన వారిని జాతీయ బీసీ సంక్షేమ కార్యాలయానికి ఆహ్వానించి గౌరవంగా సన్మానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు వీర వనిత సాకలి ఐలమ్మ ధైర్య సాహసల గురించి స్మరించుకోవడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, బీసీ మహిళా నాయకురాలు చికూరి లీలావతి, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, పట్టణ కార్యదర్శి బండి నాగేశ్వరావు , రాళ్ల బండి రామారావు, కొట్టు శేఖర్, మేకల సైదయ్య, పుప్పాల రవికుమార్, కొండా లింగారావు, కర్నేకృష్ణ, ఎరబోలు వెంకటరమణ, బ్రహ్మాచారి, పారెల్లి నరసింహారావు, క్రాంతి, బెల్లంకొండ రామదోగి, కే శీను, సైదులు , హసన్మియా, రెడితి వెంకయ్య, కంబాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లికి బోనాల పండగ



తుంగతుర్తి ప్రతినిధి జులై 14 (నిజం చెపుతాం)

తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామంలో బట్టుగూడ ముత్యాలమ్మ తల్లికి ఆదివారం బోనాల పండగను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుండి ఒక్క పొద్దు ఉన్న మహిళలు నియమనిష్టలతో ముత్యాలమ్మ తల్లికి బోనం వండి పసుపు కుంకుమలతో అలంకరించి పూలు వేపాకుల దండలను వేసి బోనం ఎత్తుకొని గుంపులు గుంపులుగా శివ సత్తు ల పూనకాలతో ఆటపాటలతో బోనాలను అమ్మవార్లకు సమర్పించారు. మహిళలు వెంట తీసుకుని వచ్చిన చీర సారేలని అమ్మవారి ముందు ఉంచి ఆశీర్వాదాలు తీసుకున్నారు. వర్షం కాలంలో కుటుంబం అంతా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మహిళలు తెలిపారు.గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ నృత్యాలు చేస్తూ సంతోషంగా డప్పు చప్పులతో బోనాల పండుగను నిర్వహించారు.

## నియోజకవర్గ అభివృద్ధి ....నా ధ్యేయం.

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్యే.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐకమత్యంతో పనిచేసి అధిక సీట్లు సాధిస్తాం.


తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు



తుంగతుర్తి ప్రతినిధి జులై 14 నిజం చెపుతాం

నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా నా బలగమని నియోజక వర్గ అభివృద్ధి న్యాయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో 65వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువాతో ఎమ్మెల్యేలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నమ్మకముతో నాకు ఎమ్మెల్యే అవకాశం కల్పించిందని, దీనితోనే సుమారు 52,000 మెజార్టీ సాధించినట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, అత్యధిక నిధుల కోసం పలువురు మంత్రులను ,ముఖ్యమంత్రి కలిసినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గాయకులు విమలక్క జయరాజ్ గిద్దె రాం నరసయ్య సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు పాలకుర్తి రాజయ్య ఓరుగంటి సత్యనారాయణ నల్లు రామచంద్రారెడ్డి దాయం ఝాన్సీ రెడ్డి మండల అధ్యక్షులు ఎల్ సోజ్ నరేష్, దొంగరి గోవర్ధన్, తుడుసు లింగయ్య ముక్కాల ఆవిలమల్లు కందుకూరు లక్ష్మయ్య సుంకరి జనార్దన్ అంబేద్కర్, తదితర నాయకులు పాల్గొన్నారు. సూర్యాపేట డిఎస్పి రవి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గరిడేపల్లి జూలై 14 నిజం చెపుతాం:

మండలంలోని గడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 24 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో ఆత్మీయంగా పలుకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని సంతోషంగా గడిపారు విందు, వినోదాలతో సాయంత్రం వరకు సందడిగా గడిపారు. నాటి ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్ రెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, వీరారెడ్డి, అనంతయ్య, మధు, బుచ్చిరెడ్డి లను పూర్వ విద్యార్థులు సన్మానించారు.పూర్వ విద్యార్థులు నాగేష్, సైదులు, రాంబాబు, ప్రసాద్, నాగరాజు, స్రవంతి, జయలక్ష్మి, కృష్ణవేణి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటి ఎన్నిక

మోతె జూలై 14 ( నిజం చెపుతాం )



మండల నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక ఆదివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు గా పల్లెల లక్ష్మణ్ , ఉపాధ్యక్షులు గా మాలోతు కోటి , ప్రధాన కార్యదర్శి గా ఏర్పుల సాయి కృష్ణ , సహాయ కార్యదర్శి గా గట్టి గుండ్ల రాము , కోశాధికారి గా గురిజాల వెంకన్న , గౌరవ సలహా దారు గా పి యస్ రాము , ప్రచార కార్యదర్శ గా ధారమల్ల ఎలీషా , కమిటీ సభ్యులు గా కొండ ఉదయ్ లను ఏన్నుకున్నట్లు లక్ష్మణ్ తెలిపారు

## సూర్యాపేట పట్టణంలో జోరుగా సాగుతున్న గుట్కా దందా.....



సూర్యాపేట్ జులై 14 నిజం చెపుతాం :

టౌన్ సిఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో అర్ధరాత్రి బేకరీలపై మెరుపు దాడి...

బేకరీల మాటున గుట్కా దందా కొనసాగిస్తున్న వ్యాపారులు.... దాడుల్లో రూ 10 లక్షల విలువైన గుట్కా స్వాధీనం....అక్రమ నిల్వలు ఉంచిన గుట్కా స్వాధీనం...

## బేకరీ యజమాని పై కేసు నమోదు...




సీఎం సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి ని కలిసిన, డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్

సూర్యాపేట్ జూలై 14 నిజం చెపుతాం న్యూస్:

సీఎం రేవంత్ రెడ్డి సలహాదారుడైన వేం నరేందర్ రెడ్డి ని ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ వూర రామూర్తి యాదవ్,మాజీ కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్,నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, బైరబోయిన శ్రీను లు మర్యాదపూర్వం కలిసి శాలువా తో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా సిడి ఆవిష్కరణ




తుంగతుర్తి ప్రతినిధి జులై 14 నిజం చెపుతాం

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ జన్మదిన వేడుక సందర్భంగా తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రుద్ర రామ్ చందర్ సొంత ఖర్చులతో ఎమ్మెల్యే మందుల సామెల్ ఫై రాచకొండ రంగన్న రాసిన పాటను తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామానికి చెందిన పోలే పాక నవీన్ పాట పాడి సీడీ తయారు చేసి జన్మదిన కానుకగా మందుల సామేల్ కు అందజేసి వారి చేతుల మీదుగా సిడి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు రుద్ర రామచందర్ నల్లు రాంచెంద్ర రెడ్డి.పోలేపాక సుదర్శన్. పోలెపాక అంజయ్య. అబ్బగాని వేణు. సంతోష్.ముత్తయ్య అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంతోషి మాత దేవాలయం లో వారాహి నవరాత్రోత్సవములు

సూర్యాపేట్ జూలై 14 నిజం చెపుతాం న్యూస్:



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయం లో ఆషాఢ మాసంలో విశేషమైన నవరాత్రి ఉత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం 9 వ రోజు దేవాలయ అర్చకులు భట్టరం వంశీ కృష్ణ శర్మ శ్రీ వారాహి మాత ఉత్సవ విగ్రహమునకు పంచామృత అభిషేకం నిర్వహించారు.అమ్మవారికి షోడోపచార పూజలు నిర్వహించి మాట్లాడారు.సప్త మాతృకలో ఒకరైన శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాలు ఎక్కువ గా ఉత్తర భారత దేశంలో ,ముఖ్యంగా తాంత్రికులు నిర్వహిస్తుంటారు అని తెలిపారు. ఈ వారాహి నవరాత్రి పూజల్లో పాల్గొన్న వారికి భూ సమస్యలు, సొంత ఇంటి కల తో పాటు ఎలాంటి దోషాలు ఉన్న నివృత్తం అవుతాయి అని తెలిపారు. 9 వ రోజు ప్రత్యేకముగా ఎర్రని పుషముల తో పూజలు నిర్వహించారు.అనంతరం మహిళలు మంగళ హారతులు పట్టి అమ్మని కీర్తిస్తూ పాటలు పాడారు. ఈ కార్యక్రమము లో దేవాలయ కమిటీ సభ్యులు బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, బేలిదే అశోక్ , బ్రాహ్మండ్ల పల్లి బాల చంద్రుడు, భక్తులు ,నూక భవాని,శివ పార్వతి, మంగ,రజనీ,విజయ లక్ష్మి, , బచ్చు నీరజ,గజ్జి.నీలిమ,సూర్యకల, దనలక్ష్మి,లీలావతి, పద్మ,తరంగిణి కవిత,లక్ష్మి శోభారాణి, కనక రత్నం, జగదీశ్వరి, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# రేపు సెక్రటేరియట్ ముట్టడికి తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ (%ఖూా%) పూర్తి మద్దతు....బారి అశోక్ కుమార్




సూర్యాపేట జులై 14 నిజం చెపుతాం న్యూస్ :
విద్యార్థి, నిరుద్యోగ , బీసీ సంఘాల ఆద్వర్యంలో జులై 15న చేపట్టనున్న సెక్రటేరియట్ ముట్టడికి తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ కుమార్ పూర్తి మద్దతు ప్రకటించారు. అశోక్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో సిద్ది రామయ్య సమక్షంలో ప్రవేశపెట్టిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయక పోవడం బీసీలను అవమానపరచడమే అన్నారు.కులగణన చేయకుండ,స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు పెంచకుండ త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతాము అని మహబూబ్‌నగర్ సభలో ముఖ్యమంత్రి ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు.నిరుద్యోగులు గత నెల రోజులుగా రోడ్లెక్కి ఉద్యమాలు చేస్తుంటె వారికి రాజకీయ రంగు పులిమి దుర్భాషలాడడం సరికాదన్నారు.%ఖూజ% వాయిదా,గ్రూప్ 2,3 పోస్టుల పెంపు నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్ అన్నారు.రేపు జరగబోయే సెక్రటేరియట్ ముట్టడిని విద్యార్థి సంఘాలు ,బీసీ సంఘాల నాయకులు,సామాజిక ఉద్యమకారులు,నిరుద్యోగులు కలిసి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో %ఖూా% సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వర్రె ఆంజనేయులు, నాగరాజు, శ్రావణ్, పరుశురాం, సంజయ్,శివ,మహేష్ నరేష్, సాయి,రమేష్, విక్రమ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రామాచారి ఉద్యోగ విరమణ అభినందన సభ



వినుకొండ జూలై 14(నిజం చెపుతాం) ఉత్తమ ఉపాధ్యాయుడు విసిహెచ్ రామాచారి ఉద్యోగ విరమణ అభినందన సభ వినుకొండలోని విఎల్ఎస్ కళ్యాణ మండపంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా న్యాయవాది పిజె లూకా సభా కార్యక్రమం నడిపించారు. న్యాయవాది లూకా మాట్లాడుతూ రమాచారిలో ఉత్తమ ఉపాధ్యాయునికి ఉండవలసిన లక్షణాలు అన్నీ పుష్కలంగా ఉన్నాయని, అంకితభావం క్రమశిక్షణ కటోర దీక్ష దక్షతలతో ఉపాధ్యాయునిగా విధినిర్వహణ సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు, బోడెపూడి హనుమయ్య పాల్గొన్నారు. విద్యార్థులలో పోటీ తత్వం పెంపొందించడమే గాక పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనటం ఆనందదాయకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామాచారి ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు నడిగడ్డ గ్రామస్తులు పాల్గొని ఘనంగా దుశ్శాలువాలతో, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి కేజే రమేష్, ఎన్ఆర్ హనుమంత ఆచారి, రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయుడు సురేష్, ఎంఈఓ ఎం సాంబశివరావు, ప్రసన్న ఎస్ టి యు చంద్రజిత్తు యాదవ్, ఆవుల రమేష్ ప్రసాద్ ప్రముఖ మెజీషియన్ బ్రహ్మయ్య భక్తుల నాగేశ్వరరావు ఉపాధ్యాయ సంఘాల నాయకులు రామాచారి దంపతులను సత్కరించి వీరి సేవలను కొనియాడారు సత్తార్ మాస్టర్ వందన సమర్పణ చేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికి సహజ యోగ

రాజమహేంద్రవరం: జూలై 14 (నిజం చెపుతాం న్యూస్ కడియం)



విశ్వవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచి 146 దేశాలలో ఆచరిస్తున్న మాతృశ్రీ నిర్మలాదేవి స్థాపించిన సహజ యోగ ట్రస్ట్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి సహజయోగ కార్యక్రమాన్ని విస్తృత పరిచినట్లు రాష్ట్ర శాఖ సభ్యులు ఆకుల పట్టాభిరామ్, బోళ్ల పద్మావతి లుతెలిపారు. ఆదివారం స్థానిక నర్సరీకి విచ్చేసిన కమిటీ సభ్యులు ఆకుల పట్టాభిరామ్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా కోనసీమ జిల్లా మండపేట మండలం ద్వారపూడి సుబ్రహ్మణ్య స్వామి ఆలయం వద్ద ఆదివారం నిర్వహించామని, దీనికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. అలాగే అనేకమంది ఆత్మ సాక్షాత్కారం పొందారన్నారు. సహజ యోగ అనేది ఏ మతానికి సంబంధించినది కాదన్నారు. సహజ యోగతో ఒత్తిడిని జయించి మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం లభిస్తాయని ప్రతి ఒక్కరు ఆచరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం శాఖ సభ్యులు లక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో విడత జనసేన పార్టీ క్రియాశీలన సభ్యత్వ నమోదు 18 నుండి ప్రారంభం



వినుకొండ జూలై 14 (నిజం చెపుతాం) నాలుగో విడత జనసేన పార్టీ క్రియాశీలన సభ్యత్వ నమోదు పెద్ద ఎత్తున జరుపాలని గుంటూరు జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి నక్క రమణారావు పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. వినుకొండ నియోజకవర్గం లోని జన సైనికులు, వీర మహిళలు, నాయకులు, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. మూడు విడతలుగా విజయవంతం అయిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ నాలుగవ విడతగా ఈ నెల 18 వ తేదీన మొదలై 28వ తేదీ వరకు కొసాగుతుంది. గతంలో క్రియాశీల సభ్యత్వం తీసుకున్న వారు కూడా రెన్యువల్ చేసుకోవాలని కోరారు. క్రియాశీలక సభ్యత్వానికి ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో , ఫోన్ నెంబర్ ఉండాలని అంతేకాకుండా సభ్యత్వానికి 500 రూపాయలు, క్రియాశీలక సభ్యత్వంకు చెల్లించాలని తెలిపారు. సభ్యత్వం తీసుకోవడం వల్ల ఐదు లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా, 50 వేల రూపాయల వరకు ప్రమాద సమయంలో వైద్య ఖర్చుల బీమా, జనసేన పార్టీ ఏర్పాటు చేయబోయే కమిటీలలో ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. నాలుగవ విడతలోనూ బలమైన స్ఫూర్తితో జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సమష్టిగా ముందుకు తీసుకువెళ్లి, విజయవంతం చేయాలని ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి లాయర్ నక్క రమణ రావు కోరారు.

## కారు ఢీకొని కొబ్బరి దింపు కార్మికుడు మృతి.

పోడూరు జులై 14,నిజం న్యూస్ ప్రతినిధి.ఎంతో ఆనందంగా ఆచంట పెద్ద పేటలో ఉన్న తమ బంధువుల ఇంటికి పుట్టినరోజు వేడుకలుకు వెళ్లి శవంగా ఇంటికి తిరిగి వచ్చిన సంఘటన ఆచంట మండలం పెనుమంచిలి లో చోటుచేసుకుంది. పెనుమంచిలి పంచాయతీ పరిధి ఇసుక గరువు గ్రామానికి చెందిన దింపు కార్మికుడు కరిణ సుందర్ రావు (54). ఆచంట పెద్ద పేటలో శనివారం తమ బంధువుల పుట్టినరోజు వేడుకలకు హాజరై భోజనం చేసి తదనంతరం విశ్రాంతి తీసుకుని ఎక్సెల్ మోటార్ సైకిల్ పై ఆచంట నుంచి పెనుమంచిలి వెళ్లే క్రమంలో ఆచంట పంచాయతీ పరిధి కవురుపాలెం వద్ద గుర్తుతెలియని కారు వెనకనుంచి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు పాలై ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్లు ఆడుతుండగా స్థానికులు 108 పై తరలిస్తుండగా పోడూరు మండలం తూర్పు పాలెం వెళ్లేసరికి మార్గమధ్యలో మృతి చెందినట్లు 108 సిబ్బంది ధ్రువీకరించారు. ఈయనకు భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. మృతుడు కుమారుడు ఫిర్యాదు మేరకు ఆచంట ఎస్ ఐ రాజ్ కుమార్ కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ తరలించారు.

## తొలి ఏకాదశికి చక్రపొంగలితో అంకురార్పణ



వినుకొండ జూలై 14(నిజం చెపుతాం) తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వాక నిత్య అన్నదాన ప్రధాన సేవకులు జాజులమాల్యాద్రి ఆధ్వర్యంలో కొండపైన వేంచేసియున్న శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం వద్ద మహిళా సేవకుల ఆధ్వర్యంలో రాసి పొంగలి కార్యక్రమాన్ని మొక్కుబడిలో భాగంగా ఏర్పాటు చేయడం జరిగింది. తొలి ఏకాదశి పండుగ మూడు రోజులు పాటు జరుగుతున్న నరసింహ స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమాలకు సంబంధించి స్వామివారి వద్ద పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. పండుగ రోజున భక్తులకు ఉచిత త్రాగునీరు అన్న ప్రసాదం ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలో ఉన్నటువంటి మహిళా భక్త బృందం పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాజులు మాల్యాద్రి, బద్దిక నరసింహారావు వెంకటేశ్వర్లు రాము మహిళా భక్త బృందం పాల్గొన్నారు

## షోకాజ్ నోటీసులు జారీ

రాజమహేంద్రవరం రూరల్: జూలై 14 (నిజం చెపుతాం న్యూస్ కడియం)
జాయింట్ కలెక్టర్ సీజనల్ వ్యాధులపై సందర్శన చేయు సందర్భంలో కడియం ఎంపిడివో, కడియం పంచాయితీ కార్యదర్శి, వేమగిరి పంచాయతీ కార్యదర్శి హాజరు కాకపోవుటపై షోకాజు నోటీసు జారీ చేయడ మైనదని ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ కే. దినేష్ కుమార్ శనివారం రాత్రి ఒక ప్రకటనలో తెలియ చేశారు.సీజనల్ వ్యాధుల వ్యాప్తి నిర్మూలన నేపథ్యంలో జిల్లా జిల్లా కలెక్టర్ పి ప్రశాంత్ ఆదేశాలు మేరకు జిల్లా వ్యాప్తంగాశనివారం డ్రై డే నిర్వహించడం జరిగిందని తెలియ చేశారు.

సీజనల్ వ్యాధుల విషయములో ప్రభుత్వ యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంది. జాయింట్ కలెక్టర్ వారి సందర్శన సమయంలొ హాజరు కానీ కడియం ఎంపిడివో జి. రాజ్ మనోజ్, కడియం గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి ఎం. శ్రీనివాస రెడ్డి, వేమగిరి గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి కె వి ఎస్ ఎస్ ఎన్ రాజశేఖర్ లకు జాయింట్ కలెక్టర్ కె..దినేష్ కుమార్ ఆదేశాల షోకాజ్ జారీ చెయ్యడం జరిగిందనీ జిల్లా గ్రామ పంచాయతీ అధికారి డి. రాంబాబు తెలియ చేశారు. వారి సంజాయిషి ని 24 గంటల్లో జిల్లా కలెక్టర్ వారికి లిఖిత పూర్వకంగా వ్యక్తిగతంగా హాజరై ఇవ్వవలసిందిగా ఆ ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగిందని పేర్కొన్నారు.

## నేడు సీతంపేటలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

పార్వతీపురం, జూలై 14 (నిజం చెపుతాం) : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్)ను సోమ వారం సీతంపేటలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సీతంపేట ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు తమ సమస్యలు సమర్పించవచ్చని ఆయన చెప్పారు. జిల్లా అధికారులు అందరూ సీతంపేటలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్)కు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## మార్గాని సేవలు మహెూన్నతం



రాజమహేంద్రవరం రూరల్: జూలై 14 (నిజం చెపుతాం న్యూస్ కడియం)
పిల్లలు,మొక్కలు ఒకే కోవకు చెందుతారని,మొక్కలు లేనిదే మనుగడ లేదని,పాఠశాలలకు అవసరమైన మొక్కలు కావాల్సినవి ఇవ్వగలనని మార్గానిసత్యన్నారాయణ హామీ ఇచ్చారు.

ప్రజా ప్రతినిధిగా, తెలుగుదేశం నాయకుడిగా,, నర్సరీ రైతుగా మార్గాని సత్యనారాయణ చేస్తున్న దాతృత్వ సేవలు ,విద్యారంగాన్ని ప్రోత్సహిస్తున్న తీరు

మహెూన్నతమైనవని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం నేత కే.జయరాజు కొనియాడారు.తాను గతంలో మండల విద్యాశాఖాధికారిగా పనిచేసిన కాలంలో విద్యాశాఖకు మార్గాని అందించిన సేవలు మరువలేనివని,మెరిట్ విద్యార్థులను నగదు బహుమతులిచ్చిప్రోత్సహించేవారనిమాజీ విద్యాశాఖాధికారి వి. లజపతిరాయ్ మార్గానిని కొనియాడారు. ఆదివారం తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బుర్రిలంకలో మార్గాన్ని సత్యనారాయణ ని వారు ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక నాయకుడిగాన్నే కాకుండా నిండు మానవత్వం స్ఫురించిన ఔదార్య దయామయుడు మార్గాన్ని సత్యనారాయణ ని వారన్నారు. నిరుపేదలకు విద్య, వైద్య, ఉపాధి, సేవా రంగాల ద్వారా

ఆయన చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. మార్గాన్ని వల్లే ఈ ప్రాంతంలో చాలామంది తెలుగుదేశం పార్టీకి అభిమానులుగా మారటం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు నిమ్మకాయల శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి విజయోత్సవ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే నాయకర్.



పోడూరు జులై 14,నిజం న్యూస్ ప్రతినిధి.ఆంధ్ర రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి ప్రజలు ఇచ్చిన తీర్పు అనుసరించి ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ మంచి పరిపాలన అందించేందుకు ఎన్డీఏ కూటమి కృషి చేస్తుందని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు.మొగల్తూరు మండలం జగన్నాథపురం గ్రామంలో ఆదివారం ఎన్డీఏ కూటమి విజయోత్సవ ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జనసేన పార్టీకి నూటికి నూరు శాతం ఎమ్మెల్యేలు ఎంపీలు విజయం సాధించి ప్రపంచమంతా జనసేన పార్టీ విజయాన్ని చారిత్రాత్మక విజయం గా అభివర్ణించడం దానికి జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కళ్యాణ్ కృషి వల్ల నే అని తెలిపారు. గడిచిన వైకాపా ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు సక్రమంగా నిర్వహించకుండా అవినీతి పరిపాలన అందించడం వల్లే రాష్ట్ర ప్రజలు బ్రహ్మాండమైన తీర్పు ఎన్డీఏకు అందజేశారని ఆయన గుర్తు చేశారు. నరసాపురం నియోజకవర్గం లో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా పరిపాలన నిజాయితీగా అందించేందుకు తమ శక్తులు లేకుండా కృషి చేస్తానని తెలిపారు. నరసాపురం నియోజకవర్గం ఏర్పడిన అనంతరం ఎన్నడూ లేని విధంగా బంపర్ మెజార్టీతో జనసేన టిడిపి బిజెపి పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు కలిసి గెలిపించడం జరిగిందని వారి అందరి కోసం న్యాయపరమైన నిజాయితీపరమైన పరిపాలన అందించేందుకు పనిచేస్తానని తెలిపారు. తన తండ్రి కాగితపు వెంకట్రావు ను దృష్టిలో పెట్టుకుని నన్ను కూడా ఆత్మీయ సమావేశానికి ఆహ్వానించిన ఆహ్వానం కమిటీ సభ్యులకు, సహసర శాసనసభ్యులకు, ఎన్డీఏ కూటమి అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హతన ప్రతివారికి అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తొలుతగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి ఆంజనేయులు, పెడన శాసనసభ్యులు కాగితపు కృష్ణ ప్రసాదు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పొత్తూరి రామరాజు, జిల్లా టిడిపి అధ్యక్షుడు మంతెన రామరాజు,జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి చిన్న లకు ఆహ్వానం కమిటీ సభ్యులు శాలువలతో సత్కరించి ఘనంగా అభినందించారు. అనంతరం గ్రామంలో నేతలు ఏర్పాటుచేసిన టిడిపి జనసేన పార్టీలకు చెందిన జెండాలను అభిమానులు సమక్షంలో ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఎన్డీఏ కూటమి నాయకులు ,కార్యకర్తలు, విరమహిళలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆదోని అభివృద్ధి కోసం బీజేపీ పార్టీ లో చేరిక



ఆదోని జూలై14 (నిజం చెబుతాం) పట్టణంలోని 35వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి లలితమ్మ భర్త మధుసూదన శర్మ ఆధ్వర్యంలో రాష్ట్ర మత్స్యకార సంఘం రాష్ట్ర కార్యదర్శి పగడాల నీలకంఠ మరియు భాస్కరరెడ్డి కాలనీ, బీమ్ రెడ్డి కాలనీ, వైఎస్సార్ నగర్ కాలనీలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన సుమారు150 కుటుంబాలు బిజెపి పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా మధుసూదన శర్మ మరియు నీలకంఠలు విలేకరులతో మాట్లాడుతూ శాసనసభ్యులు డాక్టర్ పివి పార్థసారథి ఆదోని అభివృద్ధి కోసం నిరంతరం ఎంతో కృషి చేస్తూ ప్రజలమధ్యలో ఉంటూపట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని అందువల్ల ఆయన అడుగుజాడల్లో నడవాలనే సంకల్పంతో ఈరోజు మేమందరము బిజెపి పార్టీలో చేరడం జరిగిందిని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ నేను ఆదోని అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడతానని, ఆదోని అభివృద్ధి కోసమే ప్రజలు నాకు ఓటు వేసి గెలిపించారని ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి నాకు ఎవరు కలిసి పని చేస్తామంటే వారందరినీ పార్టీలో చేర్చుకుని ఆదోని అభివృద్ధిలో భాగస్వాములను చేస్తానని పార్థసారథి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బడాయి.పంపాపతి, బిజెపి పట్టణ అధ్యక్షులు జిందే సాయి, మధుమాధవ్ , కౌన్సిలర్ చిన్న,కల్లుబోతుల సురేష్, కృష్ణమోహన్,రవికిరణ్, వేణు, శేఖర్, భాస్కర్, విజయ్,వీరేష్, దస్తగిరి,భరత్,ఈరేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యువతను కమ్యూనిస్టులుగా తీర్చిదిద్దిన కామ్రేడ్ శివయ్య



వినుకొండ రూరల్ జూలై 14 (నిజం చెపుతాం) ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమ నేత కామ్రేడ్ పులుపుల వెంకట శివయ్య 49 వ వర్ధంతి సభను వినుకొండ పట్టణంలోని శివయ్య భవన్లో ఆదివారంనాడు ఘనంగా నిర్వహించారు. సభకు సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ బూదాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా సభలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ఒకరు మార్క్సిస్టు తత్వ శాస్త్రాన్ని బోధించి అనేకమంది యువకులను కమ్యూనిస్టులుగా తీర్చిదిద్దిన యోధుడు కామ్రేడ్ పులుపుల వెంకట శివయ్య అని ఆయన అన్నారు. మన రాష్ట్రంలో ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో వినుకొండ నియోజకవర్గం నుండి భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా రెండుసార్లు శాసనసభ్యులుగా ఎన్నికై ప్రజల మన్ననలు పొందార న్నారు. ఎన్నికల వ్యవస్థలో తీవ్రమైన మార్పులు వచ్చాయని ఎన్నికల ప్రహసనం అంతా ధన ప్రవాహం అయిపోయిందని సామాన్యులు పేదవాళ్లు నిజమైన ప్రజా సేవకులు ఈ ఎన్నికలలో పోటీ చేసి గెలిచే పరిస్థితులు లేవని ఆయన అన్నారు. ఎన్నికల వ్యవస్థలో పూర్తిగా మార్పులు చేయాలని దామాషా పద్ధతిలో ఎన్నికలు వస్తే తప్ప పేదలు సామాన్యులు కష్టజీవులు ప్రజల కోసం పోరాడే పార్టీలు ఎన్నికలలో విజయం సాధించడం కష్టతరం అయిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్లో గెలిచిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని, గత ప్రభుత్వ విధానాలు అవలంబిస్తే ప్రజలు తిరస్కరిస్తారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలు అమలు చేస్తారని, కేంద్ర ప్రభుత్వం నుండి మన రాష్ట్రానికి రావాల్సిన నిధులు తీసుకొని వచ్చుటలో మరియు రాష్ట్రానికి ఏకైక భారీ ఉక్కు పరిశ్రమ విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ కాకుండా కాపాడుతారని ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజాభీష్టం మేరకు రాష్ట్రంలో గత ప్రభుత్వ విధానాలకు చరమగీతం పాడి ప్రజాస్వామ్యాన్ని పాదుకొల్పాలని రాజ్యాంగాన్ని రక్షించాలని రాష్ట్రంలో ప్రజా రంజక పాలన చేయాలని ఆయన కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నికలలో గెలిచిన గెలవకపోయినా ప్రజల కోసం కార్మికులు కష్టజీవులు పేద బడుగు బలహీనవర్గాలు రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. అమరజీవి కామ్రేడ్ పులుపుల వెంకట శివయ్య ఈ పట్టణంలో సర్పంచి పదవి నుండి శాసనసభ్యునిగా ఎన్నికై అనేక ప్రజా సమస్యల పరిష్కారంలో మతసామరస్యాన్ని కాపాడుటలో ముందుండే వారని ఆయన అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ సందర్భంగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక హెూదా విభజన హామీల అమలుకు కృషి చేయాలని విశాఖ రైల్వే జోన్ కడప స్టీల్ ఫ్యాక్టరీ విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఉపసంహరణ పై నిలదీయాలని అందుకు రాష్ట్రంలోని పార్టీలు అన్నిటిని కలిపి ఢిల్లీ వెళ్లి కేంద్రం తో మాట్లాడాలని అందుకు కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పూర్తిగా సహకరిస్తుందని ఆయన అన్నారు. పల్నాడు జిల్లా లోని అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం వినుకొండ నియోజకవర్గంలో ఉన్నటువంటి త్రాగునీటి సమస్యలను అన్నిటినీ పరిష్కరించుటకు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చి ఆ సమస్యలు పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని ఆయన అన్నారు.

## నూతన ఏస్ఐ వెంకట్ రెడ్డిని కలిసి అభినందనలు తెలిపిన కురుమ సంఘము అధ్యక్షులు హనుమండ్లు



సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి జులై 14(నిజం చెపుతాం )నారాయణ ఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలానికి నూతనంగా విధులలో చేరిన ఏస్ ఐ వెంకట్ రెడ్డి ని ఆదివారం నాడు మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులు.కురుమ సంగం అధ్యక్షులు హన్మాండ్లు ఆదివారం నాడు పోలిస్టేషన్ లో ఏస్ ఐ ని మర్యాద పూర్వాకంగా కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మండలం లో శాంతిభద్రతల పట్ల గట్టి నిఘా ఉంచాలని కోరారు.

## పెబ్బేరు మండలం జడ్పిటిసి గారిని సన్మానించిన వనపర్తి జిల్లా దళిత నాయకులు



నిజాం న్యూస్ రేవల్లి మండలం జులై 14 జిల్లాలోని పెబ్బేరు మండల జడ్పిటిసి శ్రీమతి పెద్దింటి పద్మా వెంకటేష్ గారు ఐదు సంవత్సరాల కాలంలో పెబ్బేరు మండలంలో ఎన్నో విశిష్టమైన సేవలు అందించారు మీరు అందించిన సేవలు పెబ్బేరు మండలంలో ఎప్పుడు చిరస్థాయిగా నిలిచిపోతాయి,మీకు పదవికి మాత్రమే విరమణ కానీ మీ సేవకు విరమణ కాదని వనపర్తి జిల్లాకు చెందిన వివిధ మండలల దళిత నాయకులు జెడ్పిటిసి గారిని వారి స్వగ్రామంలో శాలువా పూలమాలతో సత్కరించి మీరు ఇక ముందు వనపర్తి నియోజకవర్గంలో ఉన్నతమైన పదవులను అధిష్టించి ఆ పదవులకే వన్నెతెచ్చేలా పాలిస్తారని, మీకు ఆ దేవుడు మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారు కొనియాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాకారుడు డప్పు స్వామి గారు, గద్వాల్ సురేష్, రంగగాళ్ల చెన్నయ్య, వడ్డెమాన్ రవి, ద్యారాపోగు నాగరాజు, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు

## నూతన లయన్స్ క్లబ్ కమిటీ అధ్యక్షులు నియామక కార్యక్రమం లో పాల్గొన్న డా. పట్లోల్ల.సంజీవ రెడ్డి





సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిది జూలై 14(నిజం చెపుతాం):- నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణ పరిధిలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నూతన లయన్స్ క్లబ్ కమిటీ అధ్యక్షులు నియామక కార్యక్రమం లో పాల్గొన్న లిడా. పట్లోల్ల.సంజీవ రెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్ వారి వెంట లయన్స్ క్లబ్ కమిటీ అధ్యక్షులు మరియు లయన్స్ క్లబ్ కమిటీ సభ్యులు వారిలో జనార్ధన్ రెడ్డి పస్ట్ డిస్టిక్ గవర్నర్, రవీందర్ గౌడ్ పస్ట్ డిస్టిక్ గవర్నర్, దిగంబర్ పాటిల్, మున్నూరు కిషన్ పిసిసి సభ్యులు, యాదగిరి మాజీ జడ్పీటీసీ రేగోడ్,వెంకట్ రావు, మన్మథ కిషోర్,చంద్ర శేఖర్,రాజు, పండరి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ బోనాల పండుగకు ఆలయాల కమిటీలకు ప్రభుత్వం చెక్కుల పంపిణీ

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 14,( నిజం న్యూస్ )సోమవారము 15-07-2024 సోమవారం రోజున ఉదయం 9 గంటలకు కుషాయిగూడ వేంకటేశ్వర స్వామి దేవాలయం లో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన బోనాల పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమం కలదు. కావున కార్పొరేటర్లు, మాజీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు , ఉద్యమకారులు మహిళ సోదరీమణులు, యువత కార్యకర్తలు, అభిమానులు మరియు దేవాలయ కమిటీ సభ్యులు తప్పక రావాలని చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని ఎమ్మెల్యే ఒక సమావేశంలో అన్నారు

## ఆగస్టు 4న అంగరంగ వైభవంగా బోనాల జాతర





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 14,( నిజం న్యూస్ )తెలంగాణలో అమ్మవారిని పూజించే ఉత్సవం బోనాల పండుగ. సంస్కృతీ సంప్రదాయాలు కలబోసిన గ్రామదేవతల పండుగిది.రాష్ట్ర పండుగ బోనాల జాతరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ముస్తాబవుతోంది. ఆగస్టు 4న ఆదివారం బోనాల వేడుకలు జరుపుకొనుటకు మేడిపల్లి లోని శ్రీ వీరాంజనేయ స్వామీ దేవాలయం ఆలయ చైర్మన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కమీషనర్ త్రిలేశ్వర్ రావు, కార్పొరేటర్లు, కొ-ఆప్షన్ సభ్యులు, పట్టణ పెద్దలు ఏకగ్రీవంగా తీర్మానించారు. మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...గతం సంవత్సరం లాగే ఈసారి కూడా బోనాలను అంగరంగవైభవంగా నిర్వహించేందుకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ భారీ ఏర్పాట్లు చేయనుంది.నగర పరిధిలోని అన్ని అమ్మవారి దేవాలయాలకు రంగులు వేయడం, విద్యుద్దీపాలంకరణ, పరిశుభ్రత,మంచి నీరు, తొట్టేల ఊరేగింపు, పార్కింగ్, బందోబస్త్ తో పాటు పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేవిధంగా అధికారులకు దిశా నిర్దేశం చేసారు.మతసామరస్యానికి..తెలంగాణ జన జీవన సాంస్కృతిక వైభవానికి ప్రతీకలైన బోనాల పండుగను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలందరూ అంగరంగ వైభవంగా జరుపుకోవాలని కోరారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ ద్వారా పటిష్ట ఏర్పాట్లు చేపడుతున్నట్లు మేడిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి, కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,మద్ది యుగేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొ-ఆప్షన్ సభ్యులు బోడిగే రాందాస్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, బీజేపీ అధ్యక్షులు నెమిలికొండ అనిల్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బండి సతీష్ గౌడ్, అలవాల దేవేందర్ గౌడ్,జావీద్ ఖాన్, బోడిగే కృష్ణ గౌడ్, యాసారం మహేష్,పాశం బుచ్చి యాదవ్, కర్రే బాలరాం,పంగ మహేందర్, పంగ ప్రణయ్, శ్రీనివాస్, కిరణ్, ఆలయ బోర్డు సభ్యులు ఎర్ర ఐలేష్ యాదవ్, జంగచారి,నాగరాజు, పవన్ గౌడ్, ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అధ్యక్షకార్యదర్శులు, వివిధ దేవాలయాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలనగర్ కాలనీలో శ్రీ సాయి ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 14,( నిజం న్యూస్ ) ఆదివారం ఉదయం మీర్పేట హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోనీ తిరుమలనగర్ కాలనీలో శ్రీ సాయి ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశ్ గౌడ్, అమరేంద్ర బాబు, శ్రీనివాస రావు, మురలీకృష్ణ, రంగసాయి, చారి, కరుణాకర్, గుమ్మడి జంపాల్ రెడ్డి, చారి, బాలరాజు, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.వి ఫౌండేషన్,కమల హాస్పిటల్ సంయుక్తంగా"ఉచిత వైద్య శిబిరం





**- పీర్జాదిగూడ 17వ డివిజన్లో " ఉచిత వైద్య పరీక్షలు,మందుల పంపిణీ**

**- సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 14,( నిజం న్యూస్ )పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ లో ఆర్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కమల హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి,కమల హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆశా అశోక్ కుమార్, ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ శిబిరంలో సుమారు 400 మందికి ఉచితంగా బిపి,ఈసీజీ,ఊపిరితిత్తుల పరీక్షలు నిర్వహించి మందులు అందించారు.ఈ సందర్భంగా పలువురు ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఆర్ వి ఫౌండేషన్ స్థాపించి ప్రతి ఏటా చలివేంద్రాలు, ఉచిత వైద్య శిబిరాలు,పేద విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ, రక్తదాన శిబిరాలు వంటి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న తుంగతుర్తి కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.డాక్టర్ ఆశ అశోక్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ, బిపి,షుగర్, ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి, ముఖ్యంగా మహిళలకు ఆరోగ్యం ఆహార అలవాట్లపై ప్రత్యేక అవగాహన శిబిరాలు,వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు డాక్టర్ ఆశ అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ అశోక్ కుమార్,కమల హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కార్తీక్,కమల హాస్పిటల్ జనరల్ మేనేజర్ జోగు నవీన్ కుమార్,అసిస్టెంట్ మేనేజర్ తుంగ ఉపేందర్, పలువురు కాంగ్రెస్ నాయకులు ,మారుతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ, కాలనీవాసులు కైలాష్, బాబు, రాజు,ప్రసాద్ కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు





**- అలరించిన భరతనాట్యం**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 14,( నిజం న్యూస్ )ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం చిలంక నాట్య కళాక్షేత్ర సంధ్యమోల్ శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, అలరిపు, తోదయం, జతిస్వరం, శ్రీరామా పదం అంశాలను సమీక్ష, అభిజ్ఞ, భవ్య, మిషిక, అద్వితీ, ఆధ్య, కనిష్క బబిత, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## ఘనంగా ఎంపీ మల్లు రవి జన్మదిన వేడుకలు



కల్వకుర్తి అమనగల్ జులై 14 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-అమనగల్లు మండల మాజీ అధ్యక్షుడు ,మాజీ ఎంపీటీసీ మండ్లి. రాములు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి 74వ. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఆదివారం అమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అమనగల్లు మండల మాజీ అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ మండ్లి. రాములు ఆధ్వర్యంలో బాణా సంచలు కాల్చి కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మనయ్య నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,శ్రీరాములు,కొండల్ రెడ్డి,గాజుల శ్రీను,బాబా, విజయ్ రాథోడ్,కిషన్ నాయక్,యాదయ్య,గండికోట మల్లేష్,భాస్కర్ నాయక్,శ్రీను నాయక్,మల్లేష్ నాయక్,రమేష్ నాయక్,మల్లయ్య,పూసల వెంకటేష్,పెంటయ్య కుమార్ గౌడ్,లక్ష్మణ్ నాయక్,సూర్య నాయక్,తోట శ్రీను,శ్రీధర్ నాయక్,కొమ్ము వెంకటేష్,లక్ష్మయ్య,మల్లేష్ నాయక్,చంద్రు నాయక్,తదితరులు పాల్గొన్నారు

## కావేరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమాన్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 14, ( నిజం న్యూస్ )ఉప్పల్ డివిజన్ లోని కావేరి నగర్ కాలనీ కమాన్(ముఖ ద్వారం) ప్రారంభోత్సవం ఆదివారం జరిగింది.కమాన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధి గా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి విచ్చేశారు.కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీలవాసుల సమక్షంలో కమాన్ ప్రారంభోత్సవం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో కావేరి నగర్ కాలనీ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, బ్రహ్మయ్య , సుంకు శేఖర్ రెడ్డి ,బజార్ నవీన్ గౌడ్ , పట్టు రాజు ,లక్ష్మ రెడ్డి గారు ,మోహన్ రెడ్డి ,రఘుపతి రెడ్డి , ప్రసాద్ , శ్రీనివాస్ రెడ్డి , బలిరెడ్డి , బసవరాజ్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు

## గౌరవ డాక్టరేట్ అందుకున్న బుగ్గారం వాసి నక్కరాజు



బుగ్గారం (నిజం చెప్తం) బుగ్గారం మండలం:తేదీ 13-07-2024 శనివారం రోజున తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియం హైదరాబాదులో ఆసియా ఇంటర్నేషనల్ రీసర్చ్ యూనివర్సిటీ నుండి విద్య మరియు ఆధ్యాత్మిక రంగాలలో చేసిన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందించిన శుభ సందర్భంలో డాక్టర్ అవార్డు గ్రహీత శ్రీ గ్లోబల్ హై స్కూల్ బుగ్గారం కరస్పాండెంట్ శ్రీ నక్క రాజు గారిని పలువురు పెద్దలు విద్యావంతులు మేధావులు మిత్రులు శ్రేయోభిలాషులు అభినందించారు

## మార్చాల గ్రామంలో కొలువుదీరిన పీర్లు



కల్వకుర్తి మండలం మార్చాల జులై 14 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కల్వకుర్తి మండలం పరిధిలోని మార్చాల గ్రామంలోని పీర్ల చావిడిలో పీర్లను కొలువుదీర్చారు,మసీదును విద్యుద్దీపాలతో అలంకరించారు. పీర్లను వెండిగొడుగులు తదితరాలతో అలంకరించి చావిడిలలో కొలువదీర్చినట్లు,17 తేదీన గ్రామంలో పీర్ల ఊరేగింపు ఉంటుందని,కుల మతాలకు అతీతంగా మొహరం (పీర్ల పండుగ )జరుపుకొంటారని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొహరం జయప్రదం చేయాలని ముజావర్లు హాసన్ సాబ్,జహంగీర్ సాబ్, చాంద్ పాషా సాబ్,మన్నె సాబ్,పాషా,లాలు మహమ్మద్,సుల్తాన్,మహబూబ్ అలీ ,చాంద్ పాషా,నిజాం సర్కార్,ఖలీల్, షరీఫ్, ఖాదర్,నిరంజన్, జహంగీర్, సాజిద్, లు తెలిపారు.

## నూతన కాలనీకి మహారెడ్డి వెంకట్ రెడ్డి కాలనీగా నామకరణం



నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి జులై 14(నిజం చెపుతాం):- నిజాంపేట్ మండలం నాగధర్ గ్రామం లో నూతనంగా నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి వెంకట్ రెడ్డి కాలనీకి నామకరణం చేసి ప్రారంభోత్సవం చేసిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి తనయుడు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మహా రెడ్డి రోషన్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే గారి సోదరుడు మహారెడ్డి దర్మపాల్ రెడ్డి గారితో కలసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు చాకలి అడివప్ప,మైపాల్ రెడ్డి, బాల్ రెడ్డి,శావల్ల సాయిలు, శ్రీ శైలం,పి.సాయిలు,అశోక్, విట్టల్, శీను,గంగారాం, మల్లయ్య, రాములు, సాయిలు,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాపకొల్లు గ్రామంలో ఘనంగా ఆషాడ మాస బోనాల పండుగ



భద్రాచలం జులై 14 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలో ఆషాడమాస సందర్భంగా బోనాల పండుగ కార్యక్రమం ఆదివారం రోజు అమ్మవారి ప్రీతిగా బోనాల పండుగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఉదయం 10 గంటలకు మహిళా భక్తులు చిన్న పెద్దలు పిల్లలు బోనాలు ఎత్తుకొని ఆలయ ప్రాంగణానికి విచ్చేసి శ్రీ కోట మైసమ్మ తల్లి దేవస్థానం నుండి కోళ్ల ఫారం సెంటర్ వరకు బోనాలతో ఊరేగింపుగా బయలుదేరినారు తిరిగి ఆలయం వద్దకు చేరుకొని బొడ్రాయికి పూజా కార్యక్రమాలు నిర్వహించినారు అంతేకాకుండా అమ్మవారికి ఉదయం 7 గంటలకు మామిడి తోరణఅలంకరణ , 8 గంటల నుండి 9 గంటల వరకు పురోహితులచే ప్రత్యేక అభిషేకాలు, కార్యక్రమం బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారికి మేకలు,కోళ్లు, భలించినారు అంతేకాకుండా పాపకొల్లు గ్రామం పాడిపంటలతో సమృద్ధిగా పండి గ్రామం అభివృద్ధి చెందాలని గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారి ప్రీతిగా ప్రతి ఒక్కరు మొక్కలు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, శ్రీకోట మైసమ్మ తల్లి భక్త బృందం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల కలయిక చిన్ననాటి స్నేహితులతో కళకళలడిన రంగారావు బంజర్



పెనుబల్లి జూలై 14 (నిజం చెపుతాం ) 40 ఏళ్ల నాటి చిన్ననాటి స్నేహితులు పూర్వపు విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలు మధుర స్మృతులను వల్లివేస్తూ రంగారావు బంజర్ గ్రామంలో ఆదివారం సందడి చేశారు. పెనుబల్లి మండలం వి ఎం బంజర్ జిల్లా పరిషత్ లో నాడు పదో తరగతి పూర్తి చేసిన వీరంతా రంగారావు బంజరు గ్రామంలోని సోమరాజు సీతారామారావు స్వగృహంలో ఏర్పాటుచేసిన ఈ అపూర్వ పూర్వ విద్యార్థుల కలయిక సమ్మేళనం వారు అత్యంత ఆనందభరితంగా గడిపారు. మిత్రులందరికీ ఒకే చోట కలుసుకొని నిత్యజీవితంలో వారు కొనసాగిస్తున్న వ్యక్తిగత ఆలోచనలను పంచుకొని సమాజానికి తమ వంతు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సోమరాజు సీతారామారావు, ఆచంట శ్రీనివాసరావు, మిట్టపల్లి జనార్ధన్ కాటినేని శ్రీనివాసరావు జోనబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు

## నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక

**- అధ్యక్షులుగా కోనకండ్ల.సాయికిరణ్, ఉపాధ్యక్షులుగా ఎండీ అఫ్రోజ్**
**- గౌరవ అధ్యక్షులు గా బట్టా భిక్షపతి(నేటి గదర్)**



కరకగూడెం జులై 14 ( నిజం న్యూస్ ): కరకగూడెం మండల ఏడవ నూతన ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఆదివారం జరిగాయి. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులుగా నవతెలంగాణ రిపోర్టర్ కొనకండ్ల.సాయికిరణ్, ఉపాధ్యక్షులుగా ఎండీ అఫ్రోజ్ గౌరవ అధ్యక్షులు గా బట్టా.బిక్షపతి, ఇల్లందు సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ నేటి నుంచి నాకు ఇచ్చిన సమయం వరకు ప్రజాల పక్షాన ఉంటు ప్రజా సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కార మార్గం చుపుతానని అన్నారు. అలాగే నా తోటి సోదరులకు విలెకర్లకు అందుబాటులో ఉంటు వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ప్రదాన కార్యదర్శి గా బుడగం.ప్రవీణ్, కార్యదర్శులుగా కలం.సాంబమూర్తి, యాకన్న విజయ్, క్రీడా విభాగం అధ్యక్షులుగా గుడ్ల.రంజీత్ కుమార్, సునీల్, దుర్గం సురేందర్ చందా.రామకృష్ణ, సభ్యులుగా రవికిరణ్, సాయికుమార్, రమేష్ , పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



కరకగూడెం, జూలై 14 (నిజం న్యూస్): సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ లు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ కనకేస్ తమ సిబ్బందితో వీరాపురం క్రాస్ రోడ్ ప్రధాన కూడలి, కరకగూడెం ప్రధాన కూడలి, మోతే, తాటి గూడెం గ్రామాలలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలు మోసపూరిత ఫోన్ కాళ్లకు నమ్మి మీ దగ్గర ఉన్న ఆధార్ కార్డు, ఓటీపీలు ఎవరికి చెప్పొద్దని అలా చెప్పినట్లయితే మీ ఖాతా నుంచి డబ్బులు మాయమైతాయని మీ ఖాతా నుంచి డబ్బులు పోతే 1930 కాల్ చేస్తే సైబర్ పోలీసులు మీ ఖాతాలపై ప్రత్యేకంగా నిఘా ఉంటుందని అప్రమత్తంగా ఉంటూ సైబర్ మోసాలకు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, సింహాచలం, రమేష్, రాజు, అశోక్, గ్రామస్తులు, యువకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## 35లక్షల రూపాయలతో చిల్కానగర్ డివిజన్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**- అభివృద్ధికి అంతులేని విధంగా చిలికానగర్ డివిజన్లో అభివృద్ధి : ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 14, ( నిజం న్యూస్)చిల్కానగర్ డివిజన్లోని నార్త్ కళ్యాణ్ పూరిలో 35 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి శంకుస్థాపన చేయడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో అంతులేని విధంగా చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి చెందుతుందని దశలవారీగా అన్ని పెండింగ్ పనులను కూడా పూర్తి చేస్తామని తెలిపారు. కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ చిల్కానగర్ డివిజన్ లో అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేస్తూ అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ముఖ్యంగా నిధుల సేకరణలో ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని చిలుకానగర్ డివిజన్ కు పెద్ద ఎత్తున నిధులు కేటాయింపుకు సహకరిస్తున్నందుకు ప్రత్యేకంగా వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , ఎద్దుల కొండల రెడ్డి ,ప్రధాన కార్యదర్శి కోకుండా జగన్, సోషల్ మీడియా అధ్యక్షులు బింగి శ్రీనివాస్,మాస శేఖర్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, పిటల్ నరేష్ , ఈరెల్లి రవీందర్ రెడ్డి,చేర్యాల శ్రీనివాస్, రామాంజనేయులు, గుడి మధుసూదన్ రెడ్డి, గూడూరు రమేష్ గౌడ్, బాలేందర్, %వీణ% షఫీ, నర్సింగ్ నేత, జిల్లాల ప్రవీణ్, కుమార్, మార్కా శీను, నార్త్ కళ్యాణ్ పూరి అధ్యక్షులు శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి, సాయి శ్రీనివాస్ , వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు వేణుగోపాల్ రెడ్డి, ఓంకార్ సింగ్ , వికాస్, రమణ గుప్తా, అమరేందర్ రెడ్డి,నార్త్ కళ్యాణ్ పూరి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నరసింహులు, శ్రీనివాసరెడ్డి, శ్రీహరి, రామరాజు, మధుసూదన్ రెడ్డి, సాయి శ్రీనివాస్, గోవిందు, రాజన్న నాయక్ , శరత్, సుచరిత, మమత, సునీత , లక్ష్మి, మంజుల, కృష్ణమోహన్, కవిత మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఎస్సై శ్రీరాములశ్రీను కుటుంబానికి అండగా నిలిచిన బ్యాచ్ మేట్లు

**- 25లక్షల రూపాయల ఆర్థికసాయం అందజేత**



జూలై 14 (నిజం చెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెంమాయమై పోతున్నదమ్మా మనిషన్నవాడు సినీగీతం వినే ఉంటాం అటువంటి రోజుల్లో ఉన్నా మనం అయినా సరే ఎస్సైగా ట్రైనింగ్ పీరియడ్ లో ఉన్న అందరూ కలిసి2014 బ్యాచ్ కుచెందిన ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ఏడాదిపాటు ట్రైనింగ్ లో తోటివారితో ఆప్యాయంగా మెలిగిన శ్రీరాముల శ్రీను శ్రీరాముల శ్రీను మరణంతో కుటుంబంలో విషాదఛాయలు గాయాన్ని కొంతైనా మాన్పించే సాయం నీఆత్మకు శాంతి చేకూర్చే ఆర్థిక దీపం అంటూ మానవత్వం బతికే ఉంది అంటూ 2014 ఏపీ-తెలంగాణ ఎస్సై వెల్ఫేర్ బ్యాచ్ మేట్స్ ఆధ్వర్యంలో ఎస్సై శ్రీరాముల శ్రీను కుటుంబానికి 25లక్షల రూపాయల చెక్కు అందజేసిన ఎస్సైలు

## బోనం ఎత్తిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 14, (నిజం చెబుతాం):-నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోటగల్లి కోటమైసమ్మ బోనాలు పండుగను ఆదివారం గాండ్ల సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం మహిళలతో కలిసి బోనం ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలలో బోనాల పండుగ ఒకటని అమ్మవారి దీవెనలకు ప్రజలపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోట మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణి మండల ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనాన్ని మంజూరు చేయించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్





జూలై 14 (నిజం చెపుతాం న్యూస్) వైరా కాన్స్టెన్సీ వైరా నియోజకవర్గ పరిధిలోని సింగరేణి మండల ప్రజలు ఆరోగ్య సమస్యలపై బాధ పడుతున్న ఇబ్బందులను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి రావడంతో 108 వాహనాన్ని సిఎస్ఆర్ నిధులతో మంజూరు చేయించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి సింగరేణి మండల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు అలాగే 30 పడకల ఆసుపత్రి అప్గ్రేడ్ చేయడం కోసం కృషి చేస్తానని అన్నారు నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యలపై ఎటువంటి ఇబ్బందులు వచ్చినా పరిష్కారం కోసం తనవద్దకు వచ్చినటువంటి ప్రతి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు ప్రజల మన్ననలను పొందుతున్నటువంటి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కి సింగరేణి మండల నాయకులు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## జర్నలిస్టులకు ఉచిత రక్త పరీక్షలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 14, (నిజం చెబుతాం):-ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్టులకు ఉచిత రక్త పరీక్షలకు విశేష స్పందన లభించింది. ఆదివారం పట్టణంలోని గంగా ఆస్పత్రిలో జర్నలిస్టులకు ఉచిత రక్త పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మంచిర్యాల నరేందర్, ఆర్మూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రశాంత్ లు మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమానికి ఉచిత రక్త పరీక్షల శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు.

## కాలభైరవ స్వామి ఆలయంలో వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 14,( నిజం న్యూస్ ) ఉప్పల్ హెచ్ఎండిఏ అవుట్ బాగాయత్ నందు స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి, తొమ్మిదో రోజు ఉత్సవము వజ్రావతారం సందర్భంగా ఉదయం 7:30 కు అభిషేకాలు మహా హొమములు మహా హారతి అన్న ప్రసాద వితరణ సాయంత్రం 5:00 నుండి ముగింపు పూజ కుంకుమార్చన మంగళ హారతి తో కార్యక్రమాలు జరిగాయి, ఈ కార్యక్రమానికి మాజీ ఉప్పల్ శాసనసభ్యులు బిజెపి నాయకులు బేతి సుభాష్ రెడ్డి మాతను కాలభైరవ స్వామిని పూజించుకొని దేవుని దీవెనలు, పురోహితుల చేత తీర్థప్రసాదాలు అందుకున్నారు, అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సుభాష్ రెడ్డిని శాలువాతో సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఆలయ కమిటీ భైరవష్టమి సందర్భంగా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు,

## దాస్ నగర్ వద్ద కారు బీభత్సం.. ఇద్దరు మహిళలు మృతి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 14, (నిజం చెబుతాం):-నిజామాబాద్ శివారులోని దాసునగర్ వద్ద ఆదివారం కారు అదుపు తప్పి రోడ్డు పక్క నుండి వెళ్తున్న మహిళలు, పిల్లలపై దూసుకువెళ్లడంతో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరు పిల్లలకు తీవ్ర గాయాలవ్వడంతో ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలియజేశారు. అజాగ్రత్తగా నడుపుతున్న కార్ డ్రైవర్ ను స్థానికులు పోలీసులకు అప్పగించారు.

## నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో ఘనంగా నిర్వహించిన బోనాలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 14, (నిజం చెబుతాం):-నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆదివారం ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ సాంప్రదాయకరంగా మన పండుగలను నిర్వహించి మన సంస్కృతిని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గేలిచిన ఓడిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు అయ్యే వరకు ప్రయత్నీస్తా - వైయస్సార్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 14,( నిజం న్యూస్ )ఘట్కేసర్ ఉమ్మడి మండలంలోని పోచారం మున్సిపల్ అన్నోజిగుడ ఎన్ టి టి సి వద్ద ఘట్కెసర్ చౌరస్తా అభివృద్ధి మైసమ్మ గుట్ట, అంకుషాపూర్ ప్రాంతాల్లో నిర్మించనున్న అండర్ పాస్ బ్రిడ్జిల గురించి గత అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రచార సమయంలో ఆ ప్రాంతల ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారం లేకున్నా ప్రజ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలిని పలు మార్లు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ని కలిసి వినతి పత్రాలు అందజేశారు, గత కొన్ని రోజుల ముందు జాతీయ రహదారి శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని కలిసి రాజివ్ గృహకల్ప కాలని కి చెందిన ఎంతో మంది పెద ప్రజలు రోడ్డు దాటుతున్న సమయం లో ప్రమాదకరంగా మరణిస్తున్నారని విన్నవించారు వెంటనే స్పందించిన కేంద్ర ప్రభుత్వం గతంలో సాంక్షన్ చెసిన సంగతి మనందరికీ తెలిసిందే ఇట్టి విషయంలో మూడు రోజులు క్రితం బ్రిడ్జి నిర్మాణం కోసం ఉన్న స్థలాన్ని పరిక్షలకు పంపడం జరిగింది, అందుకు సంతోషం వ్యక్తం చెస్తు సహకరించిన డాక్టర్ లక్ష్మణ్ ని కలిసి ధన్యవాదాలు తెలియజేసిన పోచారం మున్సిపల్ ఘట్కెసర్ మున్సిపల్ బిజెపి నాయకులు కార్యకర్తలు..

# రక్తదాన శిబిరం విజయవంతం

**- గొల్లగూడెం యువతను అభినందించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్**

వెంకటాపురం(నూగూరు) జులై/14 ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండల పరిధిలోని ఉప్పేడు గొల్లగూడెం గ్రామంలో గుండెల ప్రశాంత్ ఆధ్వర్యంలో గ్రామ యువత ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక చేయూత స్వచ్ఛంద సంస్థ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని స్థానిక వెంకటాపురం సిఐ బండారి కుమార్ ప్రారంభించగా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్ రక్త దాతలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా గ్రామ యువత ఆహ్వానించిన సిఐ బండార్ కుమార్, వైస్ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సే మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం అని ఆపత్కాలంలో ఉన్న తోటి మనిషికి ప్రాణం పోసే విలువైన సహాయమని అన్నారు. గ్రామాల్లోని యువత ఉప్పేడు గొల్లగూడెం యువతను ఆదర్శంగా తీసుకుని సమాజ శ్రేయస్సుకు వివిధ సేవా రంగాల్లో సహాయ సహకారాలు అందించడానికి ముందుకు రావాలని కోరారు. యువతలో సేవాభావం పెంపొందిస్తున్న చేయూత స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు చిడెం సాయి ప్రకాష్, గుండెల ప్రశాంత్, రావుల నాని, గుండెల మధు, కన్నబోయిన నరసింహారావు, తోట పూర్ణ, జాగరి మహేష్, బక్కతట్ల రాజు, బాతట్ల సంతోష్ మరియు గ్రామ యువత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ అభినందన సన్మాన సభ

**- ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ పొందిన గుగులోతు కిషన్ నాయక్ ను సన్మానించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 14,( నిజం న్యూస్ ). మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని జమాండ్లపల్లి ఎంపీపీ ఎస్ లో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తించిన గుగులోత్ కిషన్ నాయక్ పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆదివారం పట్టణంలోని ఏ బి ఫంక్షన్ హాల్ లో జరిగిన పదవీ విరమణ ఆత్మీయ అభినందన సన్మాన సభకు హాజరై కిషన్ నాయక్ ని సన్మానించిన.మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి ,వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న , ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ భీమ్ సాగర్ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి భూభాగర్భ జలాలనుకాపాడుకుందాం

**- వనజీవి, హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 14,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనికి చెందిన టీచర్ గురునాథం కి డాక్టర్ రేట్ వచ్చిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, వారితో మొక్కలు నాటించిన దైద వెంకన్న. ఈ సందర్భంగా హరిత మిత్ర అవార్డు గ్రహీత. దైద వెంకన్న మాట్లాడుతూ. రోజూరోజుకుకాలుష్యం.అడుగంటి పోతున్న భూగర్భ జలాలు.అంతరించి పోతున్నఅడవులు.జీవజాతులు పెరిగిపోతున్న వాయు కాలుష్యము.జల కాలుష్యం వీటి అన్నిటి నుంచి మానవులు రక్షించబడలి అంటే ప్రతి ఒక్కరు బాధ్యతతో మొక్కలు నాటలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీవాణి పాల్గొన్నారు.

# తన భూమిని సర్వే చేయించి న్యాయం చేయాలి

**- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు, జాటోత్ హుస్సేన్ నాయక్ ను కోరిన భూక్య శ్రీను నాయక్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 14,( నిజం న్యూస్). తన తాతల ద్వారా సంక్రమించిన వారసత్వ భూమి ని కొంతమంది భూభకాసురులు ఆక్రమించుకున్నారని అట్టి భూమిని సర్వే చేయించి తన భూమి తనకు ఇప్పించాలని భూక్య శీను నాయక్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయకును కోరారు. ఆదివారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను తన క్యాంపు కార్యాలయంలో కలిసి మహబూబాబాద్ మండలంలోని శనిగపురం రెవిన్యూ శివారులో గల సర్వే నెంబర్లు 273, 274, 275, 278, 279 వాటి నెంబర్లలో 1973- 74 సంవత్సరంలో 38/ఈ టెన్స్ యాక్ట్ ద్వారా తన తాతలకు సంక్రమించిన వారసత్వ భూమి 72 ఎకరాలలో 62.23 ఎకరాల భూమిని డాక్టర్ జన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి, జన్నపు రెడ్డి మంజుల, టి ఎఫ్ వై ప్రాజెక్టు అధినేత తాళ్లకోళ్ల పూర్ణచందర్ రెడ్డి, సింగం మనోహర్, కరుణావత్ వెంకన్న, కరుణావత్ రాధాబాయి, కుంచారపు వెంకటేశ్వర్లు, రామడుగు మధుసూదన్, చోడవరపు మోహన్ రావు లతోపాటు మరి కొంతమంది తనకు వారసత్వంగా సంక్రమించిన భూములను అక్రమంగా తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించుకుని, అధికారులను తప్పుదోవ పట్టించి, అక్రమ పర్మిషన్లు పొంది, అక్రమ నిర్మాణాలు నిర్మించుకుంటున్నారు. ఈ విషయంపై గత 12 సంవత్సరాల నుండి కలెక్టర్ కార్యాలయం, జిల్లా రెవెన్యూ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా కూడా ఫలితం లేదు. ఇకనైనా తమరు దీనిపై స్పందించి తన వారసత్వ భూములను జిల్లా సర్వే అధికారితో సర్వే చేపించి తనకు న్యాయం చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక సభ్యులు బోడ పృథ్వీరాజ్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్, బిజెపి మాజీ ఎంపీపీ ఎల్ది మల్లయ్య, జిల్లా నాయకులు ముల్లంగి ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమావేశాన్ని నిర్వహించిన యువజన కాంగ్రెస్ నాయకులు

**- మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆధ్వర్యంలో,**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 14, (నిజం న్యూస్) మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్ రెడ్డి , జిల్లా యువజన అధ్యక్షులు కంకర అయ్యప్ప రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగా జరగబోయే యువజన కాంగ్రెస్ ఎలక్షన్ గురించి సమావేశం జరిగింది.ఈ సమావేశం నికి వరంగల్ జోనల్ రిటర్నింగ్ ఆఫీసర్ సందీప్ హాజరై ప్రసంగించారు.భారత జాతీయ కాంగ్రెస్ యువజన విభాగం అయిన ఇండియన్ యూత్ కాంగ్రెస్, తెలంగాణ రాష్ట్రంలో మండల, అసెంబ్లీ, జిల్లా రాష్ట్ర స్థాయిలలో సభ్యత్వం పూర్తి సంస్థాగత ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది.యూత్ కాంగ్రెస్ రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ తమ సంస్థలకు అంతర్గత పార్టీ ఎన్నికలునిర్వహించలేదన్నారు. ఇది ఇండియన్ యూత్ కాంగ్రెస్ తీసుకున్న చారిత్రాత్మక అడుగు రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ, ఇండియన్ యూత్ కాంగ్రెస్ నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా యువజన విభాగాలకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్నప్పుడు ఆయన దృష్టిలో ఉంచుకున్నారు. )ఐవైసీ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ బివి మాట్లాడుతూ, పార్టీలోని యువ రాజకీయ నేతలను తమ సభ్యులే నేరుగా ఎన్నుకునే కొత్త శకానికి భారతదేశం నాంది పలుకుతుందని అన్నారు. "ఎన్నికల నాయకులను నామినేట్ చేయడం కంటే రాజకీయ వ్యవస్థలో మార్పు భారతదేశ రాజకీయాల్లో ఒక చారిత్రక పరిణామం. ఇదే నిజమైన ప్రజాస్వామ్యం అవుతుంది".తెలంగాణలోని అన్ని మండల, అసెంబ్లీ, జిల్లా మరియు రాష్ట్ర యూనిట్‌లో యూత్ కాంగ్రెస్ నాయకత్వానికి ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా జరిగేలా చూసేందుకు, ఉచిత, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిగే యూత్ కాంగ్రెస్ ఎన్నికలనుపర్యవేక్షించాల్సిందిగా ఆ సంస్థ యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ అథారిటీని అభ్యర్థించింది కాబట్టి మండల, రాష్ట్ర రిటర్నింగ్ అధికారుల బృందాన్ని నియమించారు.యూత్ కాంగ్రెస్ నామినేషన్ డ్రైవ్ 11-07-2024 నుండి 20-07-2024 వరకు జరుగుతుంది. ఆ తర్వాత, సభ్యత్వం ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుంది, తేదీలు వివరాలు %ఙఙ.ఎఙు.ఙఅ%లో ప్రచురించబడతాయి.సభ్యుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాలు ఉండాలి. యువజన కాంగ్రెస్‌లో సభ్యత్వం పొందడానికి పుట్టిన తేదీని 11-జూలై-1989 నుండి 10-జూలై-2006 వరకు నిర్ణయించారు. సభ్యుడు తప్పనిసరిగా డాక్యుమెంటరీ సాక్ష్యంగా తప్పనిసరిగా డేటా, లైవ్ ఫోటో, లైవ్ వీడియో మరియు ఓటరు గుర్తింపు కార్డు ఈ పి ఐ సిని అందించాలి. సభ్యత్వానికిముందునామినేషన్లునిర్వహించబడతాయి.అర్హతసాధించడానికిఅభ్యర్థులందరూ నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుంది.ఐ వై సి లో సభ్యునిగా నమోదు చేసుకోవడానికి ఒక ఆన్‌లైన్ ఛానెల్ మాత్రమే ఉంది. ఆండ్రాయిడ్ లో మొబైల్ యాప్..యూత్ కాంగ్రెస్ సమగ్రత అంకితభావంతో భారతదేశంలోని సామాన్య ప్రజల కోసం పని చేయాలనే ఆసక్తి ఉన్న ఎవరినైనా ఎన్నికల బృందాన్ని సంప్రదించడానికి ఆహ్వానిస్తుంది ప్రోత్సహిస్తుంది. దేశంలోని అత్యున్నత కార్యాలయాల కోసం ఇంత స్పష్టమైన పారదర్శకమైన రాజకీయ జీవిత మార్గాన్ని ఏకకాలంలో నిర్దేశించుకుంటూ సమాజానికి మరియు దేశానికి సేవ చేయడానికి ఏ పార్టీ కూడా ఈ అవకాశాన్ని అందించదు.ఇండియన్ యూత్ కాంగ్రెస్ సభ్యత్వం గురించి, ఎన్నికల గురించి లేదా మీరు యూత్ కాంగ్రెస్ నాయకుడిగా ఎలా ఎదగవచ్చు ఎన్నికలలో గెలవవచ్చు అనే దాని గురించి మరింత సమాచారం కోసం, మీరు ఈ క్రింది మార్గాలలో దేని ద్వారానైనా ఇండియన్ యూత్ కాంగ్రెస్‌నుసంప్రదించవలసిందిగా అభ్యర్థించబడింది.జోనల్ రిటర్నింగ్ ఆఫీసర్. సందీప్ కుమార్. %ఔవఎంఠవ: ఙఙ.ఎఙు.ఙఅ% ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ నాయకులు మండల యూత్ నాయకులు వివిధ విభాగాల యూత్ నాయకులు మండల నాయకులు పలువార్డు కౌన్సిలర్లు తదితరులు ముఖ్యులు పాల్గొన్నారు.

# అనాధ శవాన్ని మెడికల్ కాలేజీ కి అప్పగింత




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 14, ( నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా సికింద్రాబాద్ తండా గ్రామపంచాయతీలో "ఆదరణ వృద్ధుల ఆశ్రమం"లో మురుగన్ (45) అనే వ్యక్తి ఆదివారం మరణించగా ఆ మృతదేహాన్ని మహబూబాబాద్ మెడికల్ కళాశాలకు అప్పగించడం జరిగింది. ఆదరణ వృద్ధుల ఆశ్రమంలో 10 మంది ఆశ్రయం పొందుతున్నారు. వారిలో మురుగన్ అనే వ్యక్తి డోర్నకల్ రైల్వే స్టేషన్లో కొన్ని ఏళ్లుగా అడుక్కొని జీవనం సాగిస్తున్నాడు. ఆశ్రమంలో రెండు సంవత్సరాల నుండి ఉంటున్న మురుగన్ ఆదివారం ఉదయం అకస్మాత్తుగా చనిపోవడం జరిగింది. సమాచారం తెలుసుకున్న తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతలు ,సంఘం లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ నేతృత్వంలో అనాధ శవాన్ని మహబూబాబాద్ మెడికల్ కళాశాలకు అప్పగించే ఏర్పాట్లు చేశారు. వారు ఆదరణ అనాధ వృద్ధ ఆశ్రమాన్ని సందర్శించి మృతదేహాన్ని వాహనం ద్వారా మెడికల్ కాలేజీకి చేర్చారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి దాతలు సంఘం జిల్లా అధ్యక్షుడు పరకాల రవీందర్ రెడ్డి, క్లబ్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డిలు మాట్లాడుతూ. మెడికల్ కళాశాలలో మెడిసిన్ చదువుతున్న విద్యార్థులకు మొదటి సంవత్సరంలోనే వారి పరిశోధనలకు మృతదేహాలు అవసరం పడుతాయన్నారు. చనిపోయిన తర్వాత కూడా వారి మృతదేహాలు వైద్య విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగించి అవకాశం ఉంటుందన్నారు. కాల్చడం, పాతి పెట్టడంతో సరిపెట్టుకోకుండా ఇలా మెడికల్ కళాశాలలకు శవాలను అప్పగించడం లాంటి సమాజ సేవకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఆదరణ వృద్ధుల ఆశ్రమం ద్వారా ఆనాథలకు ఆశ్రయం కల్పించి వారికి బాసటగా నిలిచిన ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు లోకేష్ నాయక్, పార్వతిలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ రావుల రవిచందర్ రెడ్డి, క్యాబినెట్ సెక్రటరీ అనుమాల వెంకటేశ్వర్లు, క్లబ్ సెక్రటరీ చాడా అశోక్ రెడ్డి, సీనియర్ బాద్యులు మాలె కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్యుప్రెషర్ థెరపీ ట్రీట్మెంట్ క్యాంపును ప్రారంభించిన లైన్ యాల్ల మురళీధర్ రెడ్డి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 14,( నిజం న్యూస్ )మహబూబాబాద్ పట్టణం లో లైన్స్ క్లబ్ భవనంలో ఆదివారం ఆక్యుప్రెషర్ తెరపి ట్రీట్మెంట్ క్యాంపును లైన్ జిల్లా అధ్యక్షుడు యాళ్ళ మురళీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ థెరపీ ట్రీట్మెంట్ ఆదివారం నుండి శుక్రవారం వరకు ఉంటుందని సంబంధిత తెరపిస్టులు, మలామ్ సింగ్, జెపి గోస్వామి, సునీల్ తెలిపారు. ఉదయం ఎనిమిది గంటల నుండి 12 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు తెరిపి ట్రీట్మెంట్ చేయబడునని తెలిపారు. ఈ ఆక్యుప్రెషర్ తెరిపి ట్రీట్మెంట్ లో మెడ నొప్పి, హార్ట్ ప్రాబ్లమ్స్, తలనొప్పి, కీళ్ల నొప్పులు, కళ్ళు, రక్తపోటు, మధుమేహం, ఎసిడిటీ, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పి, తుంటి నొప్పి, ఆర్థరైటిస్, బ్రాంకైటిస్, నిద్రలేమి, అధిక బరువు, థైరాయిడ్ లాంటి సంబంధిత 100 రోగాలకు పైగా చికిత్స చేయబడును తెరిపిస్ట్ మలాం సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుమాల వెంకటేశ్వర్లు, రామసహాయం వెంకటరెడ్డి, రావుల రవిచంద్ర రెడ్డి, చాడ అశోక్ రెడ్డి, అనుమల సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# రోటు వెయిటర్ దొంగ అరెస్ట్



రామగుండం జూలై 14, నిజం చెపుతా%శీ%.రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని,సుల్తానాబాద్, వ్యవసాయ పనులకు వినియోగించే రోటు వెయిటర్ ను దొంగలించి పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు. మాజీ దొంగ.పోలీసుల కథనం ప్రకారం శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సిఐ సుబ్బారెడ్డి వివరాలను వెల్లడించారు. ఓదెల అన్ మండలం కొలనూరు గ్రామానికి చెందిన జంగా తిరుపతి రెడ్డి పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో 10 ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని అలాగే కొలనూరు లో 10 ఎకరాల భూమిని సాగు చేస్తూ.. జీవిస్తున్నాడని నిత్యం వ్యవసాయ పనులకు సుల్తానాబాద్ లో నివసిస్తూ.. తిరుపతిరెడ్డి రాకపోకలు సాగిస్తుండగా, సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో తొగరి అశోక్ వ్యవసాయ భూమి వద్ద శక్తిమాన్ కంపెనీకి చెందిన లక్ష ,పదివేల రూపాయల రోట్ వెయిటర్ కనిపించడంతో దొంగ లించాలనే ఆలోచన రాగ.. కొత్తపల్లిలో ఉన్న తన ట్రాక్టర్ ను సుద్దాల గ్రామానికి తీసుకువచ్చి అశోక్ వ్యవసాయ పొలంలో ఉన్న రోటు వెయిటర్ ను ట్రాక్టర్ కు తగిలించుకొని వెళ్లాడని సీఐ వివరించారు. శనివారం పోలీసులు మండల కేంద్రంలోని వడ్డెరకాలని అనే సమీపాన వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా.. ట్రాక్టర్ కు రోటు వెయిటర్ తగిలించుకొని వెళుతున్న తిరుపతిరెడ్డి అనుమాన స్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించి, కేసు నమోదు చేసుకొని చోరీకి పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి రెడ్డిని అదుపులోకి తీసుకునేందుకు కృషిచేసిన ఎస్సైలు శ్రవణ్ కుమార్ ,నరేష్ ఏఎస్ఐ తిరుపతి, కానిస్టేబుల్ రమేష్ లను ఎస్సై అభినందించారు.

# ఆర్టీసీ డిపోలో లక్ష్మే లక్ష్యం కార్యక్రమం



రామగుండం జూలై 14, నిజం చెపుతాం పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని పట్టణంలోని, ఆదివారం రోజున 14- -7 - 2024. గోదావరిఖని డిపోలో లక్ష్మే లక్ష్యం కార్యక్రమాన్ని పురస్కరించుకొని గోదావరిఖని డిపో, ఉద్యోగులకు మానసిక ఉల్లాసం కోసం పలు రకాల ఆటల పోటీలు నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా ఉద్యోగులకు రన్నింగ్ స్పూన్ ,అండ్ బాల్ ,ముగ్గుల పోటీలు మరియు మ్యూజికల్ చైర్ ఇలాంటి వాళ్ళు ఆటలను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిపో మేనేజర్ నాగభూషణం. డిపో అసిస్టెంట్ మేనేజర్ గీతాకృష్ణ . ఎంప్లాయిస్ వెల్ ఫర్ బోర్డ్ సభ్యులు టీ కే స్వామి. శ్రీమతి బి ఇందిరా దేవి మరియు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేశారు.

# 70 మంది రైతుల గోస అకాల వర్షాలకు టక్టర్ల గుంతలకు పట్టించుకోని అధికారుల వైనం



చెన్నరావుపేట్ రిపోర్టర్ జూలై 14(నిజం న్యూస్ )మాధవ నగర్ టు తిమ్మారావుపేట చర్చి దారి గత 50 సంవత్సరాల నుండి రైతులకు సాగు కోసం దారి ఇట్టి దారికి ఎన్ని గవర్నమెంట్లు వచ్చినప్పటికీ పట్టించుకోని అధికారుల నిర్లక్ష్యం ఎల్లయగూడెం మాధవ నగరం జల్లి శివారు మధ్యలో ఉన్న రోడ్డు నక్షబాట ఎలాగూడం పంచాయతీరాజ్ అధికారిని అడగగా మా పరిధిలోకి లేదు అంటున్నారు జల్లి గ్రామపంచాయతీ రాజ్ అధికారిని అడగ మా పరిధిలో లేదు అంటున్నారు ఈ రోడ్డు రైతులకు రోజురోజు దినదిన గండంగా నరకయాతనతో కూడిన బాధగా రైతులు రోడ్డుపై వచ్చి వరి నారు నాట్లు వేస్తున్నారు దీనికి గల కారణం వారికి ఇప్పుడున్న ప్రభుత్వం ఆదుకుంటుందని ధీమతో రైతులను పట్టించుకోరు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన లాభం లేదు అన్న నమ్మకంతో ఈ విధంగా చేస్తున్నాము ఇప్పటికైనా అధికారులు మా యందు దయతలచి స్పందించి రైతులకు ఒక చిరు నమ్మకం మా యందు దయతలిచి మాకు రోడ్లు కనీసం గుంతలు పూడ్చిన పర్వాలేదు అనే ధీమతో ఉన్న రైతులు సహకరించిన ఈ సంఘటనలో రైతు దొంతరబోన కొమ్మలు మంచాల సారయ్య చిలుకూరి వీరస్వామి పులి చేరు నరేష్ పులి చేరి పెద్దులు చిలుపురి గణేష్ బోల బ్రహ్మయ్య నల్లగుంట వెంకన్న రూపక సుమన్ కాటా రామ్ చరణ్ మొదలగున రైతులు అధికారులను చేతులెత్తి జోడించి ప్రాధాయపడుతూ రవాణా సౌకర్యం కోసం ప్రాధాయపడ్డ రైతులకు అధికారులు ఎమ్మార్వో గారికి ఎంపీడీవో గారికి ఇట్టి విషయంపై సర్వే చేయించి మాకు న్యాయం చేయగలరు ప్రార్థన

# గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ హర్షణీయం

**- లింగాల మహేష్ గౌడ్ గోపా మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి**



డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ జూలై 14 నిజం న్యూస్ రాష్ట్రంలోని తాటి , ఈత చెట్లు ఎక్కి కళ్ళు గీసే గీత కార్మికుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం కాటమయ్య రక్ష కిట్లను పంపిణీ చేయడం హర్షణీయమని గోపా మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్లు గీత కార్మికుల రక్షణ కోసం ప్రభుత్వం అందించే కిట్లలో తాడు, క్లిప్పులు, హ్యాండిల్స్, స్లింగ్ బ్యాగ్ ,లెగ్ లూప్ వంటి పరికరాలను అందిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు బి.సి.మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలంగాణ వ్యాప్త గీత కార్మికుల పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# తెలంగాణ కవిగాయకులకు ఘన సన్మానం

కురవి,నిజంచెపుతాం,జూలై,14: తెలంగాణ ఉద్యమంలో ప్రజలను తమ పాటలతో చైతన్యపరిచి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మానుకోట జిల్లాకు చెందిన కవి,గాయకులు కొమిర వెంకన్న,బండ వెంకన్న లకు ఉద్యమ గాన కోకిల అవార్డులను ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ వారు అందజేసిన సందర్భంగా వారిని మహబూబాబాద్ కు చెందిన కవులు గాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేశెట్టి ప్రవీణ్,పేర్ల గణేష్ ముదిరాజ్, మలికంటి వేణు,పసునూరి జంపయ్య,సాగర్ మరియు పలువురు శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## రాష్ డ్రైవింగ్ వల్ల ఓ నిండు ప్రాణం బలి



శేరిలింగంపల్లి, 14 జులై ( నిజాం చెపుతాం ) : – శేరిలింగంపల్లి బొటానికల్ గార్డెన్ పాలపిట్ట పార్కు సమీపంలో స్కూటీపై వెళుతున్నా ఒక వ్యక్తి మహిళకు యాక్సిడెంట్ చేసి పారిపోవడం జరిగింది, స్పృహ కోల్పోయి పడిపోయిన మహిళను దగ్గర ఉన్న కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చిన స్థానిక ప్రజలు, హాస్పిటల్ వారు తెలిపిన సమాచారం మేరకు అడ్రస్ అడగగా శ్రీరామ్ నగర్ కాలనీ" బి బ్లాక్ అని చెప్పి ఇంటి అడ్రసు కుటుంబ సభ్యుల పేర్లు చెప్పకుండా చనిపోవడం జరిగింది, ప్రభుత్వ ఆసుపత్రి యాజమాన్యం గచ్చిబౌలి పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయడం జరిగింది.

## కొండాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం అధ్యక్షులుగా సర్తాజ్ నియామకం



శేరిలింగంపల్లి, 14 జులై ( నిజాం చెపుతాం ) :- శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం అధ్యక్షులుగా ఎంఏ సర్తాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి.జగదీశ్వర్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. తెలంగాణ ఉద్యమంలో ఎం ఏ సర్తాజ్ కీలకంగా వ్యవహరించారు. వికలాంగుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే సర్తాజ్ కాంగ్రెస్ పార్టీ కొండాపూర్ డివిజన్ వికలాంగుల విభాగం అధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. తనకు కొండాపూర్ డివిజన్ బాధ్యతలు అప్పగించినటువంటి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ కు సర్తాజ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.


## ఈ.ఎస్.ఐ,ఈ.పీ.ఎఫ్ సీలింగ్,కనీస పెన్షన్ ను పెంచాలి.



సంగారెడ్డి జూలై 14(నిజం చెపుతాం) బి.ఎం.ఎస్ డిమాండ్.ఈ.ఎస్.ఐ,ఈ.పీ.ఎఫ్ సీలింగ్ పరిదిని పెంచి ఈ.పీ.ఎఫ్ 95 కనీస పెన్షన్ 5000 పెంచాలన్న డిమాండ్ తో కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవియా కు ఆదివారం నాడు ఢిల్లీలో జాతీయ బి.ఎం.ఎస్ ప్రతినిధులు కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బి.ఎం.ఎస్ జిల్లా కార్యదర్శి పి.మోహన్ రెడ్డి ఆదివారం సంగారెడ్డిలో మాట్లాడుతూ సీలింగ్ పెంపు వల్ల అధిక సంఖ్యలో కార్మికులకు పథకాలు వర్తిస్తాయని ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లామని అన్నారు.దేశవ్యాప్తంగా ప్రతి పారిశ్రామిక వాడలో వంద పడకల ఈ.ఎస్.ఐ ఆసుపత్రి నీ నిర్మించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.దీంతో కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అన్నారు.పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా మంత్రికి విన్నవించినట్లు ఆయన తెలిపారు.కార్మికులకు సంబంధించిన అనేక ఇతర అంశాలపై కూడా బి.ఎం.ఎస్ ప్రతినిధి బృందం మంత్రి దృష్టికి తీసుకెళ్లిందని అన్నారు.ఈ సందర్భంగా కేంద్ర కార్మిక శాఖ మంత్రి సానుకూలంగా స్పందించి కార్మికుల డిమాండ్లపై మంత్రివర్గం కృషి చేస్తుందని,కార్మికుల సమస్యలపై పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారని అన్నారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రిని కలిసిన వారిలో బి.ఎం.ఎస్ జాతీయ అధ్యక్షులు హిరన్మయి పాండ్యా,ప్రధాన కార్యదర్శి రవీంద్ర హిమ్మే,మాజీ అధ్యక్షులు సాజి నారాయణన్,మాజీ ప్రధాన కార్యదర్శి వీరేష్ ఉపాధ్యాయ,ఆర్గనైజింగ్ సెక్రెటరీ సురేంద్రన్, డిప్యూటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గణేష్ మిశ్రా,కాంట్రాక్ట్ లేబర్ బోర్డ్ చైర్మన్ సురేంద్ర పాండే,ఈ.ఎస్.ఐ.సి సభ్యుడు ఎస్ దురై రాజ్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరిగి,ప్రాణాలు పోతేనే పట్టించుకుంటారా

### – మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్



మాడ్గుల జులై 14 (నిజం చెవుతాం): మాడ్గుల మండల కేంద్రములోని చింతల్ల అంజనేయ స్వామి దేవాలయానికి వెళ్ళే నూతనంగా ఏర్పాటు చేసిన దారిలో నిత్యం చాలా మంది రైతులు,రైతు కూలీలు దేవాలయానికి వెళ్లే భక్తులు పగలు రాత్రి అనే తేడా లేకుండ వెళుతుంటారు. దారికి సమీపంలోని సూదిని వెంకట్రామిరెడ్డి అనే రైతు పొలం దగ్గర అతి భయంకరంగా కరెంట్ తీగలు వేలాడుతు బాటసారులకు,రైతులకు చేతులకు అందే ఎత్తులో ఉన్నాయి.ఈ విద్యుత్తు తీగలతో ప్రాణాలు బిక్కు, బిక్కు మంటు గడుపుతున్నారు.ఈ సమస్యపై విద్యుత్ ఏఈ కి ఎన్నో సార్లు విన్నవించినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ,పట్టించుకోవడం లేదుని మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్ వాపోయారు. మండలంలో ఇలాంటి ఎన్నో అవాంచనీయ సంఘటనలు జరిగి మనుషులు,పశువులు మృతి చెందిన సందర్భాలు కోకొల్లలు కాబట్టి తక్షణమే ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగక ముందే విద్యుత్ అధికారుల నిర్లక్ష్యాన్ని వీడి,తగిన చర్యలు తీసుకొని తీగలను సవరించి ప్రాణాపాయం జరగకుండ చూడాలని ఆయన విద్యుత్ అధికారులను కోరుతున్నాడు.

# గోల్కొండ కోట ఎల్లమ్మ తల్లి బోనాల జాతరలో కిక్కిరిసిన జనం...

### – అమ్మవారిని దర్శించుకున్న లక్ష పైనే భక్తులు...





గండిపేట్, జూలై 14 (నిజం చెపుతాం): చారిత్రాత్మకమైన గోల్కొండ కోట శ్రీ జగదాంబిక మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారి బోనాల జాతరలో గోల్కొండ కోట లో ఇసుక పోస్తే రాలనట్ల చందంగా భక్తులతో కిక్కిరిసిపోయింది. సాయంత్రం భారీ వర్షంలో సైతం భక్తులు భారీ ఎత్తున క్యూ లైన్ లో నిల్చని అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం భారీ వర్షం లో సైతం భక్తులు భారీ క్యూ లైన్ లో నిల్చొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి మూడో పూజ పురస్కరించుకొని ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు బోనాలు సమర్పించారు. డప్పు వైద్యాలతో... శివశక్తుల పూనకంతో... పోతురాజుల విన్యాసాలతో... యువత కేరింతతో... భారీ తొట్టెల ఊరేగింపులతో... అమ్మవారి బోనాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. రాష్ట్రం నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా సుమారు లక్ష పైనే జనాలు అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ అరవింద్ మహేష్ కుమార్ తెలిపారు.

### సబ్జీ మండి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు...

బోనాల ఉత్సవాల్లో భాగంగా గత 50 సంవత్సరాలుగా కార్వాన్ సబ్జి మండి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాల తోపాటు భారీ తొట్టెల ఊరేగింపు ను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీ కనకదుర్గ దేవాలయం నుంచి గోల్కొండ ఎల్లమ్మ తల్లికి భారీ తొట్టెల తో పాటు సబ్జిమండిలోని మాత మహంకాళి దేవాలయం అమ్మవారి బోనాల భారీ తొట్టిలో ఊరేగింపు తో వచ్చి బోనాలను అమ్మవారికి సమర్పించారు. ఈ బోనాల ఉత్సవాల్లో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, గంగపుత్ర సంఘం అధ్యక్షులు విజయ్ కిషోర్, ప్రధాన కార్యదర్శి వేణుబాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వినోద్ కుమార్, చంద్రకాంత్ ఆధ్వర్యంలో భారీగా తొట్టెల ఊరేగింపు కొనసాగించారు.

### కోటలో 50 మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటుచేసిన జిహెచ్ఎంసి...

అమ్మవారి మూడో పూజ పురస్కరించుకొని గతంలో భారీ ఎత్తున జనాలు రావడంతో, ఈసారి జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో 50 మొబైల్ టాయిలెట్స్ కోటలోని ఏర్పాటు చేశారు. ఇందులో మహిళలకు, పురుషులకు మొబైల్ టాయిలెట్స్ ను ఏర్పాటు చేయగా ప్రత్యేకంగా ట్రాన్స్ జెండర్ ల కోసం ప్రత్యేక మొబైల్ టాయిలెట్స్ ను ఏర్పాటు చేయడం ఇదే ప్రథమమని జిహెచ్ఎంసి సర్కిల్-13 ఈ ఈ వెంకట శేషయ్య తెలిపారు.

### జలమండలి ఆధ్వర్యంలో మంచినీటి సరఫరా...

బోనాల ఉత్సవాల్లో భాగంగా జలమండలి ఆధ్వర్యంలో భారీ ఎత్తున భక్తులందరికీ మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. మూడో పూజ పురస్కరించుకొని ఆదివారం లక్ష పైన జనాలు రావడంతో వారందరికీ సరిపోయేంత మంచినీటిని సరఫరా చేసినట్లు జలమండలి అధికారులు సాజిద్, నర్సింగరావు తెలిపారు. కేవలం ఆదివారం రోజున ఐదు లక్షల మంచినీటి ప్యాకెట్లతోపాటు అక్కడ వంట చేసుకునేందుకు కూడా 50 ట్యాంకర్ల మంచినీటిని సరఫరా చేశారు.

### భారీ పోలీస్ బందోబస్తు...

గోల్కొండ బోనాల జాతరలో భాగంగా నగర సిపి కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## ఆస్తులు కాపాడుకోవడానికి పార్టీ మారారు మిమ్మల్ని నమ్ముకున్న బిఆర్ఎస్ కార్యకర్తలు ఏమి కావాలి



శేరిలింగంపల్లి, 14 జులై ( నిజాం చెపుతాం ) : – ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పార్టీలు మారతున్న ఎమ్మెల్యే చేరికను నిలదీస్తూ, రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రత్రీకా సమావేశం నిర్వహించిన ...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పార్టీలు మారుతున్న ఎమ్మెల్యే కు ప్రజలే బుద్ధి చెబుతారు... అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఈరోజు లింగంపల్లి డివిజన్, మసీద్ బండ కార్యాలయంలో ప్రజా పాలన మరిచి – ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పార్టీలు మారతున్న ఎమ్మెల్యే చేరికను నిరసిస్తూ, రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు అధ్యక్షతన నిర్వహించిన ప్రత్రీకా సమావేశంలో గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్లు రాధాకృష్ణ యాదవ్ , ఎల్లేశ్, జిల్లా అధికార ప్రతినిధి వేణు, వరలక్ష్మి, వినయ, పద్మ, కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులుతో కలిసి పాల్గొన్న...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ 2014 లో టిడిపి ,బీజేపీ పొత్తులో టిడిపి నుండి గెలిచి ,టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే అభివృద్ధి కోసం అని పార్టీ మారారు, ఇప్పుడు తెరాస పార్టీ బి ఫామ్ మీద గెలిచి ప్రజాపాలన మరిచి – ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, విలువలకు తిలోదకాలు ఇస్తూ టీఆర్ఎస్ పార్టీ నమ్మకంతో 1,57,557 మంది ఓటర్లు ఏదో మంచి చేస్తారని మీకు ఓట్లు వేస్తే ప్రజల విశ్వాసాన్ని అవమానపరుస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అభివృద్ధి కోసం అని పార్టీ మారారు, గడచిన పదేళ్లలో మీరు నియోజకవర్గానికి ఏం చేసారని ప్రశ్నించారు, ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ లో సరిగా సిబ్బంది లేరు , ఏరోజైన చర్యలు తీసుకున్నారా లేక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలు ఏమైనా తెచ్చారా అని ఎద్దేవా చేశారు, దాదాపుగా 10 నుంచి 20 లక్షల జనాభా కలిగిన ఈ నియోజకవర్గంలో 3 నుండి 4 హాస్పిటల్స్ ఉండాలి అని హితవు పలికారు, విద్యార్థులకు డిగ్రీ కాలేజీ లు ఏమైనా తీసుకుని వచ్చారా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వ కాలేజీలు డివిజన్ కి ఒకటి ఉండాలి ఎన్ని తీసుకుని వచ్చారు, ఒక్క గ్రంథాలయం అయిన నిర్మించారా, క్రీడాకారులకు ఒక్క ప్రభుత్వ మైదానం అయిన కేటాయించారా,మహిళల కోసం ఏమైనా చేశారా,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల పెరిగి సరిపడా తరగతి గదులు లేక సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నారు, మౌలిక సదుపాయాలు కల్పనపై ఏరోజైన శ్రద్ధ చూపారా, లింగంపల్లి బ్రిడ్జి, అండర్ పాస్ , మంజీర రోడ్ ఇలా ఎన్నో పనులు నిధులు మంజూరైన ఇంతవరకు ఎందుకు పూర్తి చేయలేదు,చెరువులు సుందరీకరణ పేరుతో కబ్జాలు చేస్తుంటే ఏమ్ చేశారు, జర్నలిస్టులకు, పాత్రికేయ మిత్రులకి ఇళ్ళ స్థలాలు ఏమైనా ఇచ్చారా, టాయిలెట్ల పరిస్థితి మరీ అధ్వానం.. లక్షల లక్షలు బిల్లులు ఏరోజైన సమీక్ష నిర్వహించి పట్టించుకున్నారా అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు, పార్టీ మారాలనుకుంటే రాజీనామా చేసి మరల కాంగ్రెస్ పార్టీ బి ఫామ్ మీద ఎన్నికలకు వెళ్ళి గెలిచి వెళ్ళండి, ప్రజల తీర్పును గౌరవిస్తాం అని అన్నారు, పార్టీ మారిన ప్రతి ఒక్కరూ రాజీనామా చేసి వెళ్లాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో వెంకట స్వామి రెడ్డి , శ్రీనివాస్ యాదవ్ ,అమర్, గోపాల్ రావు, ఆకుల లక్ష్మణ్ ,విష్ణు,రమేష్, పార్వతి, అనిల్, చందు, రవీందర్ నాయక్, కార్తీక్,పాపయ్య, రాఘవ, మొదలగు వారు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయం వద్ద భక్తులకు,పేదలకు 150 మందికి అన్నదాన కార్యక్రమం

### – మై వేములవాడచారిటబుల్ ట్రస్ట్




వేములవాడ,జులై 14,(నిజం చెపుతాం)దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1175 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున రాజన్న ఆలయం వద్ద భక్తులకు పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా వేముల శ్రీనివాస్ విజయ దంపతులు, వేముల దేవరాజు వర్ష దంపతులు, విశాల షాపింగ్ మాల్ , వేములవాడ, సిరిసిల్ల శాశ్వత అన్నదాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు గారైన రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందే వారు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు కోరారు.అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నాగుల చంద్రశేఖర్, పొలాస రాజేందర్, పాత సంతోష్, నంది సాయికుమార్, నక్క వేణు, చల్లా సత్తయ్య, గొండ ప్రసాద్, సగ్గు రాహుల్, దువ్వ విజయ్, పొలాస కృష్ణ, తాళ్లపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 14, (నిజం చెపుతాం) వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు మీద ఏర్పాటు చేసిన రాజన్న స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసారు, సుమారు 200 మంది ప్రజలు ఈ వైద్య శిభిరంలో పాల్గోనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ల లక్ష్మీనారాయణ సహకారంతో రైనా హాస్పిటల్ కరీంనగర్ వారు రాజన్న స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో 13 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, ప్రభుత్వం గుర్తించి మాకు సేవా కార్యక్రమం చేసే విధంగా తోడ్పాటు అందించాలని కోరుతున్నామని, కాంగ్రెస్ హయాంలో మాకు గుర్తింపు వచ్చే విధంగా చూడగలరని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి గార్లు మమ్ములను గుర్తించాలని మేము కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్లే లక్ష్మీనారాయణ, రాజన్న స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు కందికట్ల సదానందం, ప్రధాన కార్యదర్శి గోలి సమ్మయ్య, గున్నాల దేవదాసు, వెలిగేటి రాము, గంట్యాల మల్లేశం, హాస్పిటల్ డాక్టర్ టి హర్షిత్ ఎండి పిజిషన్ చిందం సాయి కుమార్ కాసర్ల శ్రీలేఖ ఇప్పుల కవిత, నిశాని మహేష్, డాక్టర్లు తధితరులు పాల్గొన్నారు.

## రోడ్ల పైన చెత్త వేస్తే కఠిన చర్యలు

### – కౌన్సిలర్ జాపాల భావన సుధాకర్.



మహేశ్వరం, జూలై 14 నిజం, న్యూస్ ప్రతినిధి:రోడ్లపై చెత్త వేస్తే తగిన చర్యలు ఉంటాయని 12వ వార్డు కౌన్సిలర్ జాపాల భావన సుధాకర్ అన్నారు. ఆదివారం తుక్కుగూడ మున్సిపాలిటీలోని 12వ వార్డులో రోడ్లపై చెత్త వేయవద్దని కోరుతూ ఆయన ప్రజలతో కలిసి ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రోడ్లపై చెత్తను వేసి అంటురోగాలను కొని తెచ్చుకోవద్దని ఆమే సూచించారు. మున్సిపాలిటీ సిబ్బందికి తడి, పొడి చెత్తను వేరు చేసి అందివ్వాలని ఆమె సూచించారు. ఈ రోడ్లపై చెత్తలు వేయడంతో అంటురోగాలు వచ్చి ప్రజలు అనారోగ్యాల పాలు అయ్యే అవకాశం ఉందని ఆమె అన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా చెత్తను చెత్త కుండీలలో వేయాలని రోడ్ల పైన వేసి వార్డుకు చెడు పేరును తేవద్దని ఆమే తెలిపారు. రోడ్లపై చెత్త వేయడంతో అంటురోగాలు విజృంభిస్తున్నాయని తద్వారా ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సురేష్, వినీత, అనసూయ, రాజమ్మ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రేషన్ డీలర్ మృతి



చేవెళ్ల, జూలై 14 (నిజం న్యూస్) : గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఓ రేషన్ డీలర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి ఎస్ఐ ప్రదీప్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని హస్తేపూర్ గ్రామానికి చెందిన కుంటనోళ్ల బాల్ రాజ్ (36) తండ్రి కీ.శే.అనంతయ్య శనివారం రాత్రి 11 గంటల సమయంలో తన భార్యతో గొడవపడి మనస్తాపం చెంది ఎవరికి చెప్పపెట్టకుండా ఇంట్లో నుంచి బయటకు వెళ్లపోయాడు. అదే రాత్రి సైకిల్ పై చేవెళ్ల వైపు వెళ్తుండగా మధ్య రాత్రి సమయంలో దామరగిద్ద గేట్ కు సమీపంలో హెచ్ పీ పెట్రోల్ పంపు దగ్గర అతివేగంతో వస్తున్న గుర్తు తెలియని వాహనం సైకిల్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సైకిల్ పై వెళ్తున్న బాల్ రాజ్ తలకు తీవ్రమైన గాయం కావడంతో రోడ్డు పక్కన పడి అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. అటు నుంచి వెళుతున్న వాహనదారులు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వగా, ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రదీప్ కుమార్ తెలిపారు.

## సబ్ స్టేషన్ అప్ గ్రేడ్ కొరకు ఉప ముఖ్యమంత్రి ని కలిసిన ప్రభుత్వ విప్



చందుర్తి జులై 14(నిజం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం జోగపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద గల స్టేషన్ ను 132/33 %ఖఎ% సబ్ స్టేషన్ గా అప్ గ్రేడ్ చేయవలసిందిగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ను ఆదివారం జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కలవడం జరిగింది.. లో వోల్టేజ్, ఓవర్ లోడ్ కారణంగా రైతులు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయవలసిందిగా కోరారు.. దీనికి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు.. త్వరలోనే అప్ గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చారు.

## వికలాంగుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్యనీ కలిసిన పల్లకొండ కుమారస్వామి




చెన్నరావుపేట్ రిపోర్టర్ జూలై 14(నిజం న్యూస్ )వికలాంగుల కార్పొరేషన్లో వికలాంగులకు నామినేటెడ్ రాష్ట్ర,జిల్లా డైరెక్టర్ పదవులు ఇవ్వాలి.రాబోయే స్థానిక ఎన్నికలలో 5 శాతం రిజర్వేషన్ ప్రకారం వికలాంగులకు రాజకీయ అవకాశం కల్పించాలి. తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శ్రీ ముత్తినేని వీరయ్య కాంగ్రెస్ పార్టీ-వికలాంగుల విభాగం రాష్ట్ర సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పల్లకొండ కుమారస్వామి అధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి పుష్ప గుచ్చంతో అందచేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీలో కష్ట పడి పని చేసిన వారికే నామినేటెడ్ డైరెక్టర్ పోస్టులు ఇవ్వాలని తెలియ జేశారు.దివ్యాంగుల సమస్యలపై చర్చించి,ప్రతి సంవత్సరం బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయించాలని కోరడమైనది.పలు విషయాలపై సానుకూలంగా స్పందించి రాబోయే స్థానిక ఎన్నికలల్లో మరియు అన్ని సంక్షేమ పథకాలలో 5 శాతం రిజేర్వేషన్ అమలు చేయిస్తానని తెలిపారు.ప్రతి నెల 10 లోపు పింఛన్ లు ఇవ్వాలని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని పల్లకొండ కుమారస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు కాంగ్రెస్-వికలాంగుల విభాగం అసెంబ్లీ ఇంచార్జి సయ్యద్ అసద్,నర్సంపేట ఇంచార్జి ఆకారపు శ్రీను,మాజీ ఎంపీటీసీ ధరవత్ భద్రు,జిల్లా నాయకులు కూస సుదర్శన్,మాదాసు సుధాకర్, వివిధ మండల కన్వీనర్లు అడ్డురి వీరచారి,పులి రమేష్, ఎండీ ఫయాజ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు..

## నూతన బేతేలు ప్రార్థన మందిరమునకు శంకుస్థాన చేసిన కార్పొరేటర్ గద్దె బాబు



వరంగల్ ప్రతినిధి జూలై 14 నిజం న్యూస్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధి స్తంభం పెల్లి గ్రామంలోని నూతనంగా నిర్మిస్తున్న బేతేలు చర్చి మందిరమునకు భూమి పూజ శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ గద్దె బాబు మాట్లాడుతూ ఏసుక్రీస్తు మందిరము త్వరలోనే పూర్తి కావాలని యేసు ప్రభు యొక్క ఆశీస్సులు దీవెనలు సంఘ పెద్దలకు మరియు గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాస్టర్ గంధం అరుణ్ జేమ్స్ కొమ్మాల సురేష్ బాబు పోలేపాక కిరణ్ కుమార్ కొలెపాక మనోహర్ జన్ను వివేక్ ల్యాదాల్ల సుధాకర్ వేదాల ఆనందం సింగారం అంబేద్కర్ సంఘ కాపరి కొమ్ము విజయ్ కుమార్ రంగస్థలం తదితరులు పాల్గొన్నారు

## బీరన్న బోనాల పండుగ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గద్దె బాబు





వరంగల్ ప్రతినిధి జూలై 14 నిజం న్యూస్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17 వ డివిజన్ పరిధి గాడేపల్లి గ్రామంలో బుధవారం జరగబోయే బీరన్న బోనాల పండుగ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గద్దె బాబు మాట్లాడుతూ బీరన్న బోరాల పండుగ సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం పరకాల శాసనసభ్యులు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో కట్టపై నూతనంగా కరెంటు ఫోల్సు ఏర్పాటు చేయడం జరిగింది. జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ నుండి బీరన్న గుడి వద్దకు కరెంటు స్తంభాలు వేయించి స్తంభాలకు వైర్ ఫిట్టింగ్ చేయించి మరియు లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం జరగబోయే బిరన్న బోనాల పండుగను దృష్టిలో పెట్టుకొని బిరన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జి డబ్ల్యూ ఎం సి పారిశుద్ధ కార్మికులచే ఆలయ చుట్టూ పరిశుభ్రత చేయించడం మరియు దారి పొడవున చెట్లు లేకుండా కార్మికులచే పరిశుభ్రత చేయించడం జరుగుతుంది అన్నారు. భక్తులు బీరన్న దేవాలయానికి వెళ్లే విధంగా ఎలాంటి ఇబ్బంది కలగకుండా రోడ్డుపై డస్ట్ మరియు లైటింగ్స్ మున్సిపాలిటీ సిబ్బందితో ఏర్పాట్లు చేయించడం జరిగింది అన్నారు. గాడేపల్లి గ్రామంలో ముందు ముందు జరగబోయే గ్రామ దేవాలయాలకు ఎలాటి కార్యక్రమాలు కు అయినా పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి మరియు నా వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని కార్పొరేటర్ గద్దె బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జనుపాల రాంబాబు గాడ్డుల మధు పసునూరి భాస్కర్ రామ్ రాజ్ నరికే రాజు అనిల్ హరీష్ రాజు బీరన్న ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా చైతన్యం కోసం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించాలి

**- లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహానికి నిత్యమాలదరణ నిర్వాహకులు ప్రవీణ్ కుమార్.**

మహేశ్వరం, జులై 14 నిజం, న్యూస్ ప్రతినిధి: ప్రతి అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా చైతన్యం కోసం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించాలని లోయర్ ట్యాంక్ బండ్ ప్రధాన అంబేద్కర్ విగ్రహం కు నిత్యమాలాదరణ నిర్వాహకులు ప్రవీణ్ కుమార్ తెలిపారు . ఆదివారం లోతుకుంట లోని విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 71 వ వారం జ్ఞానమాల వేసే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలను చైతన్య పరచడం కోసం లోయర్ ట్యాంక్ బండ్ ప్రధాన అంబేద్కర్ విగ్రహానికి గత 12 సంవత్సరాలుగా నిర్విరామంగా ప్రతిరోజు నిత్యమాల కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆయన చెప్పారు . ఆ తరువాతనే నగర శివారులో అనేక ప్రాంతాల్లో ప్రతి అంబేద్కర్ విగ్రహం వద్ద జ్ఞానమాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు. ఇంకా అంబేద్కర్ జయంతి వర్ధంతిలు కాకుండా ప్రతివారం అంబేద్కర్ వాదులు, మానవతావాదులు క్రమం తప్పకుండా ప్రతి విగ్రహం వద్ద జ్ఞానమాల నిర్వహిస్తేనే అంబేద్కర్ కు ఘనమైన నివాళి అర్పించినట్లు అవుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో లోతుకుంట జ్ఞానమాల నిర్మాణ కమిటీ సభ్యులు అనంత రాజ్ , సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు, శ్రీమతి అస మంజుల శ్రీరాములు, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర నాయకుడు సీఎల్ యాదగిరి , కే డి రమేష్, ఆర్ చంద్రశేఖర్ , పురం కన్నయ్య, ఢిల్లీ సురేష్, కన్నయ్య , సురేష్, శివకుమార్, పవన్ కుమార్ లు పాల్గొన్నారు.

**యాప్రాల్ లో 26వ వారం జ్ఞానమాల...**




యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో 26 వ ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించడం అయినది ఈ కార్యక్రమంలో సలహాదారులు వై నర్సింగరావు, వై పి నరసింహ, మాజీ సెక్రటరీ చిర్ర రాజలింగం, అధ్యక్షులు మహేష్ కుమార్, క్యాషియర్ కే బాలయ్య ,సభ్యులు మాణిక్ రాజ్ ,డాక్టర్ శివరామకృష్ణ, మమ్మడాల యాదగిరి, రామగళ్ళ సురేష్ కుమార్, రాచ రవీందర్, చలిమల రామకృష్ణ ,కీసర బాల నరసింహ, బుచ్చి ,మొదలగు వారు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు వారందరికీ సంఘము తరపున ధన్యవాదములు తెలియజేస్తూ ఉన్నది.



**కౌకూర్ లో 25వ వారం జ్ఞానమాల మాజీ కమిటీ సభ్యులకు సన్మానం ...**

మచ్చ బొల్లారం డివిజన్ కౌకూర్లో 25వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు నిర్వహించారు. కార్యక్రమంలో గతంలో అంబేద్కర్ సంఘానికి పనిచేసిన జిపి శ్యామ్ రావు , డి ఎం శ్యామ్ రావు లను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో బి ఎస్ రవీందర్ , బాల నరసింహ , ఎం రమేష్ , బి దేవదాస్ , వి రవి , శ్రీమతి డి లక్ష్మి , నాగలక్ష్మి, సునీల్ కుమార్, దేవేందర్లు పాల్గొన్నారు.

## మొక్కను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

**- లక్ష్మీపురం పంచాయతీ కార్యదర్శి జాడి రమేష్**



మంగపేట(ములుగు)జులై 14(నిజం న్యూస్)మొక్కని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని లక్ష్మీపురం పంచాయతీ కార్యదర్శి జాడి అన్నారు. ఆదివారం వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం ఏవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఉపాధి కూలీలు చే మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా కార్యదర్శి రమేష్ మాట్లాడారు. చెట్లను పెంచడం వలన స్వచ్ఛమైన గాలి లభిస్తుందని అన్నారు .ప్రభుత్వం చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు .రాష్ట్ర ప్రభుత్వం అటవీ సంపాదన కాపాడుకోవడానికి చర్యలు తీసుకుంటుందన్నారు . స్వచ్ఛమైన గాలినీ పీల్చడం వలన అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. నాటిన మొక్కలను కాపాడుకునే బాధ్యత మన అందరి పైన ఉందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు భాస్కర్, రాధిక, గ్రామస్తులు రత్నం సురేందర్ ,హేమ రమేష్ ,పోరిక చిన్న సమ్మయ్య, అజ్మీర శ్యామల నాయక్, రక్తం రాజయ్య ఉపాధి కూలీలు ఉన్నారు.

## ఆకెనపల్లి గ్రామం లో ఎస్సీ మాదిగ డప్పు కళాకారులకు డప్పులు అందజేసిన గాదె సుధాకర్

**- నేటి ఆధునిక యుగంలో సాంప్రదాయ కళ కనుమరుగవుతున్నది కలను బ్రతికించాలన్నదే.. నా తాపత్రయం- గాదె సుధాకర్**



రామగుండం జులై 14, నిజం చెపుతాం.పెద్దపల్లి జిల్లా: రామగుండం నియోజకవర్గంలోని,అంతర్గాం మండలం , ఆదివారం రోజు ఆకెనపల్లి గ్రామంలో ,తేదీ :14-7-2024 రోజున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కో-ఆర్డినేటర్ గాదె సుధాకర్ ఎస్సీ మాదిగ డప్పు కళాకారులకు 15 డబ్బులు అందజేయడం జరిగినది. గాదె సుధాకర్ మాట్లాడుతూ... నాటి కాలంలో సాంప్రదాయ వృత్తి కళాకారులకు పెద్దపీటవేశారని నేటి ఆధునిక యుగంలో సాంప్రదాయ కళ లు మస్కబారుతున్న తరుణంలో కలను బ్రతికించాలి అంతరించిపోతున్న కలను కళాకారులను గుర్తించాలి సాంప్రదాయ కలను పోషించాలి సాంప్రదాయ కళాకారులను గుర్తించడం వల్ల సమాజంలో సమతుల్యత ఏర్పడుతుందని ఆకెనపల్లి గ్రామంలో ఎస్సీ మాదిగ కళాకారులకు 15 డబ్బులను అందజేయడం జరిగినది. అలాగే ఎప్పటికప్పుడు యువ కళాకారులను ప్రోత్సహించడానికి నేనెప్పుడూ సిద్ధంగా ఉంటానని, పూర్వీకుల నుంచి యువ కళాకారులు కలను అభ్యసించాలని భావితరాలకు కూడా సంప్రదాయ కళలు ఉపయోగపడాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది.

## రామగుండం నగరపాలక సంస్థలో పారిశుద్ధ్య కార్యక్రమం



రామగుండం జూలై 14, నిజం చెపుతాం.రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో.. శనివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. వర్షా కాలం నేపథ్యంలో శని,అది వారాల్లో కూడా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కమీషనర్ సి హెచ్ శ్రీకాంత్ ఎయిట్ ఇంక్లైన్ కాలనీ,అల్లూరు,రాజీవ్ నగర్ తండా, మారేడు పాక, ఎన్ టి పి సి ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవడంలో భాగంగా.. దోమలు,ఈగల లార్వా పెరుగకుండా టైర్లు,కుండీలలో , కొబ్బరి చిప్పల్లో నిలువ ఉన్న నీటిని పారపోయించారు . ఇంటి ఆవరణతో పాటు పరిసరాలను పరిశుభ్ర%శీ%గా ఉంచుకోవాల్సిన ఆవశ్యకతను గృహస్థులకు వివరించారు.వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో.. పాల్గొని డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా తదితర అంటువ్యాధులు బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.కాచి వడబోసి చల్లార్చి శుభ్రపరిచిన నీటినే తాగాలని సూచించారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యున్ని సంప్రదించాలని సూచించారు.

## తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన చిర్రగోని ఉదయ్ ధీర్



మహబూబాబాద్ రూరల్ జూలై 14 నిజం చెప్తాం న్యూస్ ప్రతినిధి నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఇండియా బలపరిచిన తెలంగాణా స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎన్యూజే ఇండియా జాతీయ ఉపాధ్యక్షులు నారగొని పురుషోత్తం,టీయస్ జేయూ రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్,కార్యదర్శి తోకల అనిల్ కుమార్ కోశాధికారి పాపని నాగరాజు ల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సభ్యుల సమావేశంలో జిల్లాలో గత ఐదు సంవత్సరాలుగా జర్నలిస్టుల అభ్యున్నతికి తాను చేస్తున్న సేవలకు గాను అందరి ఏకగ్రీవ తీర్మానంతో రెండవసారి యూనియన్ అధ్యక్షులుగా చిర్రగోని ఉదయ్ ధీర్ ను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా, మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా టీఎస్ జే యూనియన్ సేవలు, పోరాటాలు విస్తృతంగా నిర్వహిస్తామని,నిత్యం ప్రజలకు ప్రభుత్వానికి వారదిగా పనిచేస్తూ ఏండనకా వాననకా శ్రమిస్తూ వార్తల సేకరణ చేస్తున్న జర్నలిస్టులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ఇప్పటివరకూ ఎన్నో ఉద్యమాల కార్యాచరణ చేసి జయాపజయాలు పక్కన పెట్టి ప్రతీక్షణం జర్నలిస్టుల అభ్యున్నతికి నిరంతర అలుపెరగని పోరాటాలు చేస్తూనే ఉంటుందని దేశంలో కూడా ఎన్ యూ జే బలమైన జర్నలిస్ట్ కనుసన్నలలో మన తెలంగాణా స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ బలోపేతం కోసం అందరూ కృషిచేయాలని ,తమ యూనియన్ తరపున జర్నలిస్టులకు గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పిస్తామని,జర్నలిస్టుల హక్కులు,సౌకర్యాల సాధన కోసమే తమ యూనియన్ నిరంతరం కృషిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా తనను తన సేవలను గుర్తించి తనకు రెండోసారి జిల్లా అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా తీర్మానం చేసిన యూనియన్ సభ్యులకు,నేతలకు, జాతీయ,రాష్ట్ర నేతలకు జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న ఎండోమెంట్ ట్రిబ్యునల్ చైర్మన్ ఎం వెంకటేశ్వరరావు




వేములవాడ,జులై 14,(నిజం చెపుతాం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని ్టుంబ సమేతంగా ఎండోమెంట్ ట్రిబ్యునల్ చైర్మన్ ఎం వెంకటేశ్వరరావు కోడె మొక్కు చెల్లించుకొనిన అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసినారు.నాగిరెడ్డి మండపంలో చైర్మన్ దంపతులకు ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించారు.వీరి వెంట ఏ ఈ ఓ లు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, ప్రతాప నవీన్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఆలయ పరిరక్షకులు, అలీ శంకర్ ఆలయ ఇన్స్పెక్టర్ సంకపల్లి పవన్ ,ఈవో సిసి ఎడ్ల శివ సాయి తదితరులు ఉన్నారు.

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిని కలిసిన వస్త్ర వ్యాపార సంఘం నాయకులు:



రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 14, (నిజం చెపుతాం) పార్లమెంటు జాయింట్ కన్వీనర్ రవీందర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ని సిరిసిల్ల పాలిస్టర్ వస్త్ర వ్యాపార సంఘం, చేనేత వస్త్ర వ్యాపార సంఘం, పవర్లూమ్ ఉత్పత్తి దారుల సంఘం, సిరిసిల్ల ఆసాముల సంఘం సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు తో సిరిసిల్లలో వస్త్ర వ్యాపారం సంక్షోభంలో ఉందని అందరూ కలిసి ప్రభుత్వం ఆర్డర్లు స్థానిక టెక్స్టైల్ రంగం సమస్యలపై మంత్రికి వివరించగా సానుకూలంగా స్పందించి తొందర్లోనే సిరిసిల్లలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు పూర్తి స్థాయి తోడ్పాటు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## అంగరంగ వైభవంగా పీర్ల పండుగ సంబరాలు..

**- బంచరాయితండ లో అంబరానంటిన పీరీలు...**





మహబూబాబాద్ రూరల్ జూలై 14 నిజం చెప్తాం న్యూస్ ప్రతినిది బంచరాయితండ గ్రామం లో ఘనంగా పీరిల్ల పండగ సంబరాలు కుల మాతాలకతీతంగా జరిగే పీర్ల మొహరం పండుగను ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భక్తులు మాట్లాడుతూ శత్రువులతో పోరాడి ప్రాణాలు అర్పించిన ముస్లిం వీరుల త్యాగానికి ప్రతీకగా మొహరం పండుగను జరుపుకుంటున్నారు. 9 రోజులపాటు నిర్వహించే ఈ పండుగలో ప్రతిరోజు ఊదుపోగలు డప్పుమోతలతో చర్ల కోలలతో దులో దులా అంటూ పీరిలను ఊరేగింపు చేస్తారన్నారు. ముఖ్యంగా లాల్ సాహెబ్, రణ హుస్సేన్ పీరీలను అమితంగా ఆరాధిస్తారన్నారు. చావుడి నుండి పీరీలను బయటకు తీసినప్పుడు ముందుగా లాల్ సహేబ్ ను కొబ్బరికాయ కొట్టి బయటికి తీస్తారు. ఆ తరువాత రణ హుస్సేన్ పీరీలను మేకపోతులు, గొర్రెపోతులను, బలి ఇచ్చిన తరువాత రణ హుస్సేన్ పీర్ను ఎత్తుకొని బలి ఇచ్చిన రక్తంలో దునికి చావడి ముందు ఉన్న అగ్నిగుండంలో పీరీలను ఎత్తుకొని డప్పుల మోతల నడుమ గుండం లోనికి దునుకుతారు. గుండంలో దొరికిన ఆ తరువాత గుండం చుట్టూ దూల ఆటలు ఆడి గ్రామాలలోకి తిప్పుతారు. ఈ యొక్క కార్యక్రమంలో బాలు, శ్రీకాంత్, భీముడు, శ్రీను, లాలు, దేవా, అశోక్, ఉదయ్, గణేష్, శేఖర్, వినోద్, సుధాకర్, నరేష్, పూర్ణ, భాస్కర్, సుక్య, తదితరులు పాల్గొన్నారు.